ప్రజాశక్తి

ఆదివారం 20 జూలై 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

రవాణా కేంద్రంగా వెలుగొందిన పాత బస్టాండ్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ పాత బస్టాండ్‌కు దశాబ్దాల చరిత్ర ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక ప్రధాన రవాణా కేంద్రంగా వెలుగొందింది. అన్ని ప్రధాన నగరాలకు బస్సుల రాకపోకలు సాగించేవి. దీనిని 1950 - 1960 మధ్య ఎపిఎస్ ఆర్‌టిసి వారు నిర్మించారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తన సేవలను విస్తరించడానికి విజయవాడను ముఖ్య కేంద్రంగా ఎంచుకుంది. రైలు ప్రయాణానికి అవకాశం లేని ప్రయాణీకులకు ఇప్పట్లో ఇది ప్రధాన రవాణా కేంద్రం పనిచేసింది. విజయవాడ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో ఉండడంతో ప్రయాణీకులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. ఈ కారణంగానే దశాబ్దాలపాటు ప్రయాణీకుల రవాణాకు కేంద్ర బిందువుగా నిలిచింది. ఆర్‌టిసి ఆదాయానికి వెన్నెముకగా నిలిచింది. పాత బస్టాండ్ నుండే ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు, బీసెంట్ రోడ్డు ప్రారంభమవుతాయి. అత్యంత కమర్షియల్ ప్రాంతంలో పాత బస్టాండ్ స్థలం ఉంది. దీనిలోనే ఆర్‌టిసి గవర్నరుపేట - 2 డిపో కూడా నడుస్తోంది. తాజాగా ఈ స్థలంపై లూలూ కంపెనీ కన్ను పడింది. లూలూ కంపెనీకి స్థలాన్ని అప్పగించేందుకు ప్రభుత్వం పావులు కదుపుతోంది. సుమారు రూ.400 కోట్లకుపైగా ఉండే ఈ స్థలాన్ని ఎపిఎస్ ఆర్‌టిసిని బలోపేతం చేయడానికి ఉపయోగించాల్సిన ప్రభుత్వం... అందుకు భిన్నంగా లూలూకు ఇచ్చే ప్రతిపాదనలను ముందుకు తీసుకురావడాన్ని ఆర్‌టిసి సిబ్బందే వ్యతిరేకిస్తున్నారు. పాత బస్టాండ్, విద్యాధరపురం డిపో స్థలాలను బడా కంపెనీ లూలూకి కట్టబెట్టే ప్రయత్నాన్ని పలువురు వ్యతిరేకిస్తున్నారు.

నేడు ధర్నా

పాత బస్టాండ్ స్థలాన్ని లూలూ కంపెనీకి అప్పగించే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉదయం 11.30 గంటలకు సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించనున్నారు. పాత బస్టాండ్ వద్ద జరిగే ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం కోరింది.

లూలూకు ఇచ్చే ప్రయత్నాన్ని విరమించాలి : సిపిఎం

లూలూ కంపెనీకి విజయవాడ పాత బస్టాండ్ స్థలాన్ని ఇవ్వొద్దని, ఆర్టీసీకి చెందిన విలువైన స్థలాన్ని బడా కంపెనీలకు కట్టబట్టే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ నగరం నడిబొడ్డున ఉన్న రూ.400 కోట్ల విలువైన ఆర్టీసీ స్థలాన్ని (పాత బస్టాండ్ తదితర స్థలాలు) బహుళ జాతి సంస్థ అయిన లూలూ కంపెనీకి బడా మాల్స్ నిర్మించడానికి కట్టబెట్టే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మెట్రో తదితర ప్రజా రవాణా వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ఓవైపు (మిగతా 2లో)

ఎట్టకేలకు ఎఇఇకి రిలీవ్ ఆర్డర్

విశాఖలో కిషోర్ కాల్ లొకేషన్‌ను గుర్తించిన పోలీసులు

ప్రజాశక్తి - తిరువూరు : జల వనరుల శాఖ అధికారులు, ఎంఎల్‌ఎ కొలికపూడి తన బదిలీని నిలిపివేసి వేధిస్తున్నారని సూసైడ్ లెటర్ రాసి అదృశ్యమైన తిరువూరు ఎఇఇ వి.కిషోర్‌ను రిలీవ్ చేస్తూ శనివారం డిఇఇ ఉత్తర్వులు జారీ చేశారు. తాను బదిలీ అయినా రిలీవ్ చేయకుండా ఇఇ, డిఇఇ, ఎంఎల్‌ఎ ఇబ్బందులు పెడుతున్నారని, దీంతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు, తన చావుకు వారే కారణమని సూసైడ్ లెటర్ రాసి అదశ్యమైన తిరువూరు ఇరిగేషన్ ఎఇఇ కిషోర్‌ను విధుల నుండి రిలీవ్ చేస్తూ శనివారం డిఇఇ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనను గత నెలలో బదిలీ చేసిన నాగార్జున సాగర్ ఓ అండ్ ఎం గౌరవరంకు రిలీవ్ చేశారు. ఇదిలా ఉండగా ఏఇఇ కిషోర్ విధులకు హాజరు కావడం లేదని, కనిపించటం లేదని డిఇఇ గురువారం రాత్రి 12 గంటల సమయంలో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటానికి వచ్చారని, అప్పటికే మిస్సింగ్ కేసు నమోదు చేశామని డిఇఇకి చెప్పినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మరోవైపు ఎఇఇ కిషోర్ శనివారం ఉదయం 7 గంటల సమయంలో కిషోర్‌కు ఆయన భార్య ఫోన్ చేయగా మాట్లాడకుండా స్విచ్ఛాఫ్ చేశారని ఎస్ఐ తెలిపారు. కాల్ లొకేష్ విశాఖపట్నంలో ఉన్నట్లు చూపించిందని, కుటుంబ సభ్యులు అక్కడకు వెళ్లారని ఎస్ఐ తెలిపారు.

నేడు తెలకపల్లి రవి రచనల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేట బాలోత్సవ్ భవన్ 2వ అంతస్తులో ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ప్రముఖ రచయిత, సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి రచనల ఆవిష్కరణ సభ జరుగుతుందని ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈసభలో ప్రముఖ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి, ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ, నవ తెలంగాణ బుక్‌హౌస్ సంపాదకులు కె.ఆనందాచారి, ప్రజాశక్తి పూర్వ జనరల్ మేనేజర్ వి.కష్ణయ్య, ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్, సాహితీ స్రవంతి అధ్యక్షులు కెంగార మోహన్, సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ, జిఆర్‌కె పోలవరపు సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, పిఎన్ఎం సీనియర్ గాయకులు జగన్ పాల్గొంటారు.

కేసులకు భయపడేది లేదు

ఎంపి మిథున్ రెడ్డి

వార్త మెయిన్‌లో

డిజిటల్ గ్రోత్ ఇంజన్లుగా నగరాలు

- మంత్రి నారా లోకేష్
- ఐటెక్ సిటీలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కార్యాలయం ప్రారంభం

వార్త మెయిన్‌లో

విఎంసి స్థలాన్ని మఠాలకు అప్పగించొద్దు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగర ప్రజల ఆస్తిగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాలని, సుమారు రూ.25 కోట్ల విలువైన స్థలాన్ని మఠాలకు అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం (మిగతా 2లో)

బృందావన్ కాలనీలోని విఎంసి స్థలాన్ని పరిశీలిస్తున్న కాశీనాథ్, కృష్ణ

భారీ వర్షం.. ఖరీఫ్ సాగుకు ఊతం...

- కృష్ణాలో 30.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఖరీఫ్ పంటల సాగుకు వర్షం ఊతం ఇచ్చింది. నీరందక ఎండుతున్న పంటలకు జీవం పోసింది. నీటికోసం అష్టకష్టాలు పడుతున్న అన్నదాతలకు ఊరట నిచ్చింది. గురువారం ఉదయం 8.30 నుంచి శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు కృష్ణా జిల్లాలో సగటున 30.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పమిడిముక్కల మండలంలో 97.2 మిల్లీమీటర్లు, ఘంటసాలలో 81.4, కంకిపాడులో 77.2, ఉయ్యూరులో 60.8, గూడూరులో 48.2, తోట్లవల్లూరులో 43.6, చల్లపల్లిలో 40.6, మచిలీపట్నం ఉత్తర, దక్షిణాల్లో 31.4, బంటుమిల్లి, పెదపారుపూడిల్లో 29.2, పెనమలూరులో 24.6, పామర్రులో 23.8, ఉంగుటూరులో 21.2, పెడనలో 19.8, కృత్తివెన్నులో 18.2, మొవ్వలో 17.4, గుడ్లవల్లేరులో 14.6, గుడివాడలో 14.2, కోడూరులో 13.2, అవనిగడ్డలో 11.8, నాగాయలంకలో 8.8, గన్నవరంలో 4.2, అత్యల్పంగా నందివాడలో 3.8, బాపులపాడులో 3.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కృష్ణాడెల్టాకు సాగునీటిని విడుదల చేసిన తర్వాత కృష్ణాజిల్లాలో ఈ ఖరీఫ్‌లో 1.62 లక్షల హెక్టార్లలో వరి సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ నెల 15వ తేదీనాటికి 20,657 హెక్టార్లలో వెద పద్ధతిలో, 10,676 హెక్టార్లలో నాట్లు వేశారు. మొత్తం 31,333 హెక్టార్లలో వరి సాగవుతోంది. 5 వేల హెక్టార్లకుగాను 3,687 హెక్టార్లలో వరి నారుమళ్లు పోశారు. ఈ క్రమంలోనే కాల్వల నుంచి విడుదలైన నీరు శివారు ప్రాంతాలకు అందక రైతులు అవస్థలు పడుతున్నారు. దీనికితోడు జూలైలో 15 రోజులకు 72 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా, 57 మిల్లీమీటర్లు మాత్రమే వర్షం కురిసింది. వాతావరణ మార్పులతో వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇది వరి సాగుకు సమస్యగా మారింది. వర్షాధారంగా వెద పద్ధతిలో సాగైన వరి, నారు మళ్లకు సకాలంలో నీరు అందక పలు ప్రాంతాల్లో ఎండిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో కురిసిన వర్షం ఎండిన పంటలకు ఒకింత జీవం పోస్తుందని రైతులు చెబుతున్నారు.

కార్మికుల కృషితోనే 'సూపర్ స్వచ్ఛత లీగ్' పురస్కారం

మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ 'సూపర్ స్వచ్ఛత లీగ్' సాధించడంలో నగర ప్రజల సహకారం, ఉద్యోగులు, కార్మికుల కృషి ఎంతో ఉందని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. విఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, వైసిపి ఫ్లోర్‌లీడర్ అవర సత్యనారాయణలతో కలిసి మేయర్ శనివారం విలేకరులతో మాట్లాడారు. సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విజయవాడ నగర పాలక సంస్థ తరుపున తాము స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో 10 లక్షల జనాభా కన్నా ఎక్కువ ఉన్న జాబితాలో దేశంలోని ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత విజయవాడ నగరపాలక సంస్థ చేరుకోవటం ఇదే మొదటి సారని పేర్కొన్నారు. విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందన్నారు. 2021 తర్వాత మళ్లీ 2024లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవటం ఇది రెండోసారని అన్నారు. ఇప్పటివరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాలలోనే నిలుస్తోందని, ఈ నేపథ్యంలో సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందని అన్నారు. దీనికి ముఖ్యకారణం నగర ప్రజల సహకారం, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది కృషి ఎంతో దాగి ఉందని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ మాట్లాడుతూ విజయవాడ నగరానికి ఉత్తమ పురస్కారం రావటానికి ముఖ్య కారకులు పారిశుధ్య కార్మికులని అన్నారు. ఈ సందర్భంగా తమతోటి కార్పొరేటర్లకు, అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

శాతవాహన కళాశాలను పున:ప్రారంభించండి...

కళాశాల పరిరక్షణ కమిటీ రౌండ్‌టేబుల్ తీర్మానం

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : పేద, మధ్య తరగతి వర్గాలకు తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్న శాతవాహన కళాశాలను పున: ప్రారంభించాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని శాతవాహన కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. కళాశాల భవనాలు రాత్రికి రాత్రి అక్రమంగా కూల్చివేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని, కూల్చిన వారితోనే మళ్లీ నిర్మించాలని, వివాదాలకు కారణమైన సొసైటీ సభ్యులు, ప్రిన్సిపాల్ కరస్పాండెంట్‌లను తొలగించాలని, కళాశాల సొసైటీని రద్దు చేసి ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని తీర్మానించింది. ఈ రౌండ్‌టేబుల్ సమావేశం శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్ భవనంలో జరిగింది. కళాశాల కమిటీ కార్యదర్శి, ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 2011లో తనను సొసైటీలో చేర్చుకుని కార్యదర్శి పదవి ఇచ్చారని, కానీ ఆ రోజు నుండి వివాదాల నడుమ ఇప్పటికీ తానే నిర్వహిస్తూ సిబ్బందికి ప్రతినెలా జీతాలు, మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నానని చెప్పారు. కళాశాల అభివృద్ధి కోసమే తప్ప కబ్జా కోసం రాలేదన్నారు. తనపై అసత్య ఆరోపణలు వచ్చాయన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. పరిరక్షణ కమిటీ అధ్యక్షులు వి.శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.రామ్‌మోహన్ రావు, పిడిఎస్‌యూ కార్యదర్శి రాజేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఏ రవిచంద్ర, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కె పోలారి, నాయకులు ఎం.రామకష్ణ, సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ బాషా, పరిరక్షణ కమిటీ కన్వీనర్ డి.విష్ణువర్ధన్, పూర్వ ప్రిన్సిపాల్ వి.సాంబిరెడ్డి, ప్రచార కార్యదర్శి మోతుకూరి అరుణకుమార్, కో కన్వీనర్ లు వల్లూరు నాగబాబు, సైనుద్ధిన్, రవికిరణ్ పాల్గొన్నారు.

ఓల్గా ఆర్చరీ అకాడమీకి ట్విల్స్ అధినేత జయేష్‌కుమార్ బాసట

కలెక్టర్ లక్ష్మీశకు రూ.5 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బంగారు కుటుంబానికి మార్గదర్శకులై బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన ట్విల్స్ షోరూం అధినేత జయేష్ కుమార్ అభినందనీయులని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పీ4లో తాను సైతం భాగస్వామిని అవుతానని ట్విల్స్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జయేష్ కుమార్ ముందుకు వచ్చి ఓల్గా ఆర్చరీ అకాడమీని దత్తత తీసుకున్నారు. ఈ మేరకు కలెక్టరేట్ ఛాంబర్‌లో శనివారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశను కలిసి రూ. 5 లక్షల చెక్కును అందచేశారు. అనంతరం బంగారు కుటుంబం నడుపుతున్న ఓల్గా ఆర్చరీ అకాడమీ అభివద్ధికి అవసరమైన రూ.10 లక్షల నిధిలో భాగంగా తొలి విడతగా రూ.5 లక్షల చెక్కును అకాడమీ కోచ్ చెరుకూరి సత్యనారాయణకు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అందజేశారు.

ప్లాస్టిక్ నిషేధాని ప్రజల సహకారం అవసరం

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, నగర పరిశుభ్రత దృష్ట్యా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించడానికి నగర ప్రజలు, వ్యాపార సంస్థలు సహకరించాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర పిలుపునిచ్చారు. స్థానిక సత్యనారాయణపురంలోని జోనల్ కార్యాలయంలో "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమం శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ లో ప్లాస్టిక్ ఇచ్చిన వారికి గుడ్డ సంచులను కమిషనర్ అందజేశారు. సీజ్ చేసిన సుమారు 1170 కేజీల నిషేధిత ప్లాస్టిక్కు ప్రదర్శించారు. తదుపరి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో కాలుష్యాన్ని తగ్గించే విధంగా మొక్కలను నాటించి, ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, హానికర ప్లాస్టిక్ అంతం పై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో నగర కమిషనర్, అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) డాక్టర్ డి చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఒహెచ్ డాక్టర్ కె అర్జున రావు పాల్గొన్నారు.

విజయవాడ 4వ జూనియర్ డివిజన్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 1244 of 2019

K.J.N. ప్రసాద్ - వాది

Vs

నజీర్ షరీఫ్ (లేటు) వగైరాలు - ప్రతివాది

ప్రతివాద్లు 4 షేక్ నజీబ్,
తండ్రి: లేటు నజీర్ షరీఫ్
ప్రతివాద్లు 5 నహీద్ షరీఫ్,
తండ్రి: లేటు నజీర్ షరీఫ్
ప్రతివాద్లు 6 అక్‌బర్ షరీఫ్,
తండ్రి: లేటు నజీర్ షరీఫ్
C/o. షరీఫ్ ఎలక్ట్రానిక్స్ 27-6-205, చాయా హోటల్ బిల్డింగ్, ప్రకాశంరోడ్డు, గవర్నరు పేట, విజయవాడ-2.

పై దావాలో 4 to 6 ప్రతివాద్లుకు దావా నోటీసు నిమిత్తం ది. 05-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. సదరు ప్రతివాద్లుకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజుపై కోర్టులో ఉదయం 10.30 లకు హాజరయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్ష మందు తీర్మానించబడును.

ఇట్లు
పి. శేషుమోహన్
వాది తరపున అద్వకేటు
విజయవాడ-2.

In the Court of the Principal Civil Judge (Senior Division) at Nuzivid
S.C.OP. No. 02/2025.

Between:
1. Abburi Srinivasa Rao
2. Jasti Prameela Rani - Petitioners

And

Nil - Respondent

GENERAL NOTICE

The above petitioners filed the above case for Succession Certificate in the wake of Sri Abburi Venkateswara Rao and Abburi Venkatravamma who were died intestate leaving the above petitioners as their legal heirs for which Abburi Venkateswara Rao having shares and debentures in a private limited company I.e., LINK intime india Private Limited, Delhi, holding shares in Bharat Rasayan Limited,and Abburi Venkatra vamma having shares and debentures in a private limited company I.e., KFIN Technologies Limited, Hydera bad, holding shares in Coromandel International Limited, for which the General notice is ordered on 23.06.2025 by the Hon'ble court. If anybody having any objections/Claims may appear before the said Hon'ble court on 11.08.2025 by 10.30 A.M failing which the Hon'ble court treat the same as there is no objection for issuing of Succession Certificate in favour of the petitioners . Hence this General Notice.

PAILA DURGA PRASAD
Nuzivid.86888 85899
Kakaraparthi Naga Sridhar Vijayawada.
9291664444. Advocates.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (HONBLE V ADDL. DISTRICT JUDGE) ELURU

M.V.O.P.97/2025

Between:
Nallagachu Chetaneswar ...Petitioner
&
Parvathaneni Ramakrishna & Others ...Respondents

పై నంబర్ గ్రంథంలో R1 పర్వతనేని రామకృష్ణ వెంకటేశ్వరరావు, డ్రైవర్ ఆఫ్ మారుతీ సుజుకి వేగనర్ 2XI AGS బీరింగ్ నెం.AP 39 KK 1717, R/o.D.No.C-131, దుగ్గిరాల గ్రామం, పెదవేగి మండలం. R3: యునైటెడ్ ఇండియా ఇన్సురెన్స్ కంపెనీ లి॥, Rep by its డివిజినల్ మేనేజర్ ఆర్ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, కృష్ణాజిల్లా. అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట **ది.30-7-2025 తేది ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొండా యశ్వంత్
అడ్వకేట్, ఏలూరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పెరుమాళ్ళ సంధ్య W/o:** పెరుమాళ్ళ సురేష్, **వయస్సు:** 26సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం:** పేరకలపాడు గ్రామము, కంచికచర్ల మండలము, యన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయిం చుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

<u>షెడ్యూలు ఆస్తి:</u> యన్.టి.ఆర్. జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రారు వారి తాలూకా కంచికచర్ల మండలం, పెరకలపాడు గ్రామపంచాయితీ ఏరియాలోని పేరకలపాడు గ్రామం తాలూకా సర్వే నెం.83 దాఖలా చ॥గ॥ 126.లు స్థిరాస్థి నివేశన స్థలము అందునగల డోర్ నెం.3-37, అసెస్మెంట్ నెం.388, **డాక్యుమెంట్ : 3775/2025,** గల ఆర్‌సిసి డాబా ఇల్లునకు హద్దులు : **తూర్పు:** కందుల బుజ్జి గారి స్థలము, **దక్షిణము:** పెరుమాళ్ళ రాజేష్ గారి స్థలము, **పడమర :** కందుల సజ్జన రావు గారి ఇల్లు, **ఉత్తరము :** పంచాయితీ సిమెంట్ రోడ్డు.

రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్ & నోటరీ, జగ్గయ్యపేట, సెల్ :9848412620

ప్రకటన

మహారాజశ్రీ గన్నవరం అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్.నెం. 50/2022

బిట్వీన్ :
చిలమకూరి నారాయణరెడ్డి ....వాది
అండ్
1) పీసా అప్పలస్వామి
2) పీసా శ్రీనివాస్ (డైడ్)
3) పీసా పద్మ
4) పీసా కిరణ్మయి
5) పీసా పవన్‌సాయి మణికుమార్
.... ప్రతివాదులు

(3 టు 5 ప్రతివాదులు చనిపోయిన 2వ ప్రతివాది స్థానే వారసులుగా ఐ.ఎ. నెం. 220/2023 ఉత్తర్వుల ప్రకారం ది. 4-10-2024న ఇంప్లీడ్ కాబడినారు)
(5వ ప్రతివాది మైనరు అయినందున అతనికి తల్లి, నేచురల్ గార్డియన్ : పీసా పద్మ 3వ ప్రతివాదిని గార్డియన్‌గా ఐ.ఎ. నెం.221/2023 ఉత్తర్వుల క్రింది ది. 24-10-2024న నియమించబడినది)

వాయిదా : 30-7-2025

దావా సమన్లు

టు, ప్రతివాదులు 3, 4, 5 :-

3వ ప్రతివాది : పీసా పద్మ, భర్త : లేటు పీసా శ్రీనివాస్, 38 సం॥లు, హౌస్‌వైఫ్, వైఎస్ఆర్ అర్బన్‌ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎదురు, కె.ఎల్.రావు పార్కు రోడ్డు, లంబాడీపేట, విజయవాడ - 520 001, ఎన్‌టిఆర్ జిల్లా.

4వ ప్రతివాది : పీసా కిరణ్మయి, తండ్రి : లేటు పీసా శ్రీనివాస్, 20 సం॥లు, స్టూడెంట్, వైఎస్ఆర్ అర్బన్‌ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎదురు, కె.ఎల్.రావు పార్కు రోడ్డు, లంబాడీపేట, విజయవాడ - 520 001, ఎన్‌టిఆర్ జిల్లా.

5వ ప్రతివాది : పీసా పవన్‌సాయి మణికుమార్, తండ్రి : లేటు పీసా శ్రీనివాస్, స్టూడెంట్, వయస్సు సుమారు 17 సం॥లు, వైఎస్ఆర్ అర్బన్‌ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎదురు, కె.ఎల్.రావు పార్కు రోడ్డు, లంబాడీపేట, విజయవాడ-520 001, ఎన్‌టిఆర్ జిల్లా. being minor re. by his mother- natural గార్డియన్ : పీసా పద్మ, ప్రతివాది నెం.3

పై నెంబరు దావాలో 3, 4, 5 ప్రతివాదులయిన మీకు మీ హాజరుకై శ్రీ పై కోర్టువారి నుండి ఎన్నిసార్లు దావా సమన్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను పంపినను అవి అమలు జరుగక తిరిగి వచ్చినవి. ఇట్టి స్థితిలో పై నెంబరు దావాలో మీ హాజరుకై పై కోర్టులో పై నెంబరు దావా ది. 30-7-2025కు వాయిదా అయివున్నది. సదరు వాయిదా తేది ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరయి సంజాయిషీ తెలియజేసుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయటమైనది.

(శ్రీ పై కోర్టువారి ఉత్తర్వులననుసరించి)

డి.బదరీనాథ్
వాది తరఫు అడ్వకేట్
గన్నవరం, **గన్నవరం -521101, కృష్ణాజిల్లా.**
ది.18-7-2025 **సెల్ : 9440778676**

మొదటిపేజీ తరువాయి

విఎంసి స్థలాన్ని మఠాలకు అప్పగించొద్దు

రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. లబ్బీపేట బందావన్ కాలనీలో ఉన్న మున్సిపల్ క్వార్టర్స్ స్థలాన్ని కర్నూలు రాఘవేంద్ర స్వామి మఠానికి అప్పచెప్పేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. మున్సిపల్ కార్పొరేషన్ స్థలాన్ని నగర ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా వినియోగించాలని చేశారు. బందావన్ కాలనీలో శనివారం సిపిఎం బందం పర్యటించింది. మున్సిపల్ కార్పొరేషన్ స్థలాన్ని పరిశీలించింది. ఈకార్యక్రమంలో దోనేపూడి కాశీనాథ్, సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లోనే అప్పటి టిడిపి ప్రభుత్వం దీనికి సంబంధించి ఆదేశాలు జారీ చేసిందన్నారు. అప్పుడు ఇచ్చిన ఆర్డర్ అమలు కాలేదని తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి కూటమి ప్రభుత్వం మళ్లీ ఆ ప్రతిపాదనలను తెరమీదకు తీసుకువచ్చిందన్నారు. నగరం నడిబొడ్డున, అత్యంత విలువైన భూమిగా ఇది ఉంనద్నారు. మార్కెట్ ధర ప్రకారం దీని విలువ సుమారు రూ.25 కోట్లు ఉంటుందన్నారు. ఈ స్థలాన్ని ప్రజలు, కార్పొరేషన్ అవసరాలకు ఉపయోగపడేలా ఉపయోగించాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కోరాడ రమణ, టి.చంద్రశేఖర్, నగర కమిటీ సభ్యులు ఎన్.నాగేశ్వరరావు, వి.గురుమూర్తి, వరప్రసాద్, రవీంద్ర, మురహరి, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

లూలూకు ఇచ్చే ప్రయత్నాన్ని విరమించాలి

ప్రైవేటు స్థలాలను సేకరిస్తూ, మరోవైపు విలువైన ఆర్టీసీ, ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు బడా కంపెనీకి ధారాదత్తం చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికే వాల్‌మార్ట్, మెట్రో, రిలయన్స్, డి మార్ట్ తదితర బడా కంపెనీలు రిటైల్ వర్తక రంగంలో ప్రవేశించి విజయవాడ, పరిసర ప్రాంతాల్లోని చిన్న, మధ్యతరగతి వ్యాపారాలను పూర్తిగా దెబ్బతీశాయని, అనేక సంస్థలు మూతపడ్డాయని తెలిపారు. లూలూ వంటి కంపెనీల మాల్స్ నిర్మాణం ద్వారా చిన్న, మధ్య తరగతి వ్యాపారాలు మరింత నాశనం అవుతాయని పేర్కొన్నారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారులకు రాయితీలు ఇవ్వకుండా, పన్నుల భారాలు వేస్తూ ప్రభుత్వాలు ఇబ్బంది పెడుతున్నాయని, మరోవైపు లూలూ వంటి బడా కంపెనీలకు ప్రయోజనం చేకూరుస్తూ ఆర్‌టిసి స్థలాలను ధారాదత్తం చేయటం గర్హనీయమని పేర్కొన్నారు. ఆర్‌టిసి సంస్థను బలోపేతం చేయటానికి ఆర్థిక సహాయం అందించాల్సిన ప్రభుత్వం... ఆ సంస్థ స్థలాలనే బడా కంపెనీలకు కేటాయించడం తగదని పేర్కొన్నారు. ఈ ప్రకటనపై సిపిఎం విజయవాడ పశ్చిమ, మధ్య, తూర్పు నగర కార్యదర్శులు బి.సత్యబాబు, బి.రమణారావు, పి.కష్ణ సంతకాలు చేశారు.

డాక్యుమెంట్ పోయినది

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామ కాపురస్తురాలు అన్నపనేని శివరామకృష్ణ గారి భార్య అన్నపనేని సుధారాణి డాక్యుమెంట్స్ పోయినవి. డాక్యుమెంట్ నెంబర్:2820/2016. ఈ డాక్యుమెంట్లు ది 13-07-2025వ తేదీన వీరవల్లి గ్రామంలో గల బ్యాంకు వద్దకు వెళ్ళు రోడ్డు మార్గమున జారిపోయినవి, వెళ్లి చూసుకొనగా కనిపించలేదు. ఈ డాక్యుమెంట్స్ ఆర్ఎస్ నెంబర్ 44 -7 ఎ రూ దాఖలా 148.7 చ. గ ఖాళీ నివేశనా స్థలం వట్లూరు స.రిలో ద. నెం. 2820/2016రుగా రిజిస్ట్రేషన్ క్రయ దస్తావేజు. పోయిన డాక్యుమెంట్లను ఎంత వెతికినను దొరకలేదు సదరు డాక్యుమెంట్ పోయింది అని వీరవల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు కూడా చేసినాను. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్, ఫోన్ నెంబర్ కు తెలియచేయగలరు.

ఇట్లు
అన్నపనేని సుధారాణి.
డోర్ నెం: **8-28** వీరవల్లి,
బాపులపాడు మండలం, క్రిష్ణా జిల్లా.
ఫోన్ నెం:**9666233790.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యాధరపురం బ్రాంచి
డి.నెం.1-3-87, విధ్యాధరపురం, విజయవాడ.
కాంటాక్ట్ నెం.లు. 9653605351, 8861060020.

వాహనం అమ్మకం నోటీసు

ఈ క్రింద పేర్కొన్న వాహనం(లు) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్) ద్వారా ఫైనాన్స్ చేయబడి, నిర్ణీత గడువులో చెల్లింపు చేయని ఋణగ్రహీత/హామీదారు నుండి స్వాధీనం చేసుకోబడిన వాహనం అమ్మకానికి అందుబాటులో ఉంది. వాహనంను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారు భౌతిక తనిఖీ మరియు వాహనం వివరాల కోసం క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారిని సంప్రదించవచ్చు.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్ లెటర్‌తో పాటు **రూ. 5,000/- (అక్షరాలా ఐదు వేల రూపాయిలు మాత్రమే)** వాపసు చేయదగిన / సర్దుబాటు చేయదగిన బ్యాంకర్స్ చెక్ లేదా పే ఆర్డర్‌ను ఉపయోగించి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విద్యాధరపురం బ్రాంచి**కు అనుకూలంగా, చెల్లింపబడే విధంగా వడ్డీ లేని ధరావత్తు సొమ్మును డిపాజిట్‌గా సమర్పించాలి.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్‌ను "వాహనం నెం (స్క్రాప్డ్ వెహికల్ టాటా బోల్ట్ XE 2016) కొనుగోలు కోసం కోటేషన్" అని ఉన్న సీలు చేసిన కవరులో సమర్పించాలి మరియు **ది. 04.08.2025న మధ్యాహ్నం 12:00** గంటలలోపు క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారికి చేరాలి. సీల్డ్ కోటేషన్లు **ది.05.08.2025న మధ్యాహ్నం 12:00** గంటలకు తెరవబడతాయి మరియు తమ ఆఫర్‌లను సమర్పించిన కొనుగోలుదారులు ఆ సమయంలో హాజరు కాగలరు.

విజయవంతమైన బిడ్డర్లు కోట్ చేసిన ధరను కోటేషన్ తెరిచిన తేది నుండి 10 (పది) పని దినములలోపు లేదా బ్యాంక్ పొడిగించిన ఏదైనా సమయం లోపు పూర్తిగా జమ చేయాలి, అలా చేయడంలో విఫలమైనచో ధరావత్తు సొమ్ము జప్తు చేయబడుతుంది మరియు వాహనం(లు) తక్షణమే విక్రయించబడుతుంది.

వాహనం(లు) "ఉన్నది ఉన్నట్లుగా" విక్రయించబడుతుంది మరియు బ్యాంక్ వారు నిర్ణయించిన రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించబడదు. క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారు ఏటువంటి కారణం చెప్పకుండా అన్ని లేదా ఏవైనా ఆఫర్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి అధికారం కలిగియున్నారు.

వాహనం వివరాలు (తయారీ & మోడల్ & సంవత్సరం)	రిజిస్ట్రేషన్ నెం.	రిజర్వు ధర
TATA BOLT XE 2016 (వాహనం స్క్రాప్ చేయు స్థితిలో ఉంది)	వాహనం స్క్రాప్డ్ చేయు స్థితిలో ఉంది	Rs. 25,000/-

తేది: 19-07-2025 బ్రాంచి హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహారాజశ్రీ Vవ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఏలూరు జిల్లా, ఏలూరు

<u>ఎం.వి.ఓ.పి.నెం.62/2025</u>

బిట్వీన్:
బురగడ్డ శేషకుమారి ...పిటీషనర్స్
&
ఏటకుంట అంకిరెడ్డి & ఇతరులు ...రెస్పాండెంట్స్

<u>STEPS PETITION FILED BEHALF OF THE PETITIONER UNDER ORDER-5 RULE - 20 of C.P.C.</u>

పై నంబరు గ్రంథంలో 2వ రెస్పాండెంట్ రుక్సానా, భర్త షేక్ జానీ, మోటార్ సైకిల్ ఓనర్ నెం.AP 39G 7955, R/o.H.No.76-14-70, ప్రియదర్శిని కాలని, భవానిపురం, విజయవాడ, కృష్ణాజిల్లా. అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట **ది.30-7-2025 తేది ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బద్ది వరహాలరావు, బద్ది శిరీష
బద్ది అవినాష్, అడ్వకేట్స్,
ఏలూరు. సెల్: 9440653935

నేడు స్మార్ట్‌మీటర్ల రద్దుపై సదస్సు

ప్రజాశక్తి-గన్నవరం : స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలనీ, ట్రూ అప్ చార్జీల సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను తొలగించాలని, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుండి గన్నవరం సుందరయ్య పార్కు ఎదురుగా ఉన్న ఎన్జీవో హెరీమ్ సదస్సు జరుగుతుందని ప్రజా వేదిక నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు శనివారం తెలిపారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా ప్రజా వేదిక నాయకులు సిహెచ్. బాబురావు, సయ్యద్ అప్సర్ పాల్గొంటారని చెప్పారు. ప్రజా సంఘాల నాయకులు, విద్యావంతులు, వ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

లెక్చరర్ పోస్టుల రాత పరీక్షలకు ఏర్పాట్లు : డిఆర్ఒ

పరీక్షల ఏర్పాట్లపై సమీక్షిస్తున్న డిఆర్ఒ చంద్రశేఖరరావు

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా పరిధిలో జరుగుతున్న ఏపీపీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షలను సమన్వయంతో పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏపీపీఎస్సీ, పోలీస్, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో జిల్లా పరిధిలో జూలై 20వ తేదీ నుండి జూలై 23వ తేదీ వరకు జరగనున్న పలు లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షలను జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తోందని, మొత్తం 1,813 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులే కాకుండా ఇన్విజిలేటర్లు ఎవరూ కూడా పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు వంటి ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని, వాటిని పరీక్ష కేంద్రం వెలుపలే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లో ఉంచే విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఎటువంటి జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరవకుండా మూసి ఉంచాలని, అదేవిధంగా ఆయా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి 144వ సెక్షన్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. .ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు ఆరోగ్యరాణి, విజయలక్ష్మి, స్పెషల్ బ్రాంచ్ ఎస్పై కిషోర్, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బొప్పన్న శరత్ గోపాల్ ఫౌండేషన్ చైర్మన్ ఝాన్సీ రాణి, తారాచందులు అన్నారు. మండలంలోని పెంజద్రా గ్రామంలో ఇంద్ర మహల్ ఫంక్షన్ హాల్ లో శంకర్ హాస్పటల్, గుంటూరు వారి సౌజన్యంతో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో పలు పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అవసరం ఉన్నవారికి ఆపరేషన్ నిమిత్తం పలు సూచనలు చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపుగా 500 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నిర్వాహకులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా హెల్త్ క్యాంప్ : బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు బొపన్న శరత్ గోపాల్ ఫౌండేషన్ చైర్మన్ ఝాన్సీ రాణి వారి కుమారుడు తారాచందులు తెలిపారు. ఈ ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపుకు గ్రామీణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కనపర్తి పుట్టినరోజు వేడుకలు

అవనిగడ్డలో కేకు కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం అవనిగడ్డ సెంటర్లో ఏఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు టిడిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బం డే శ్రీనివాసరావు, కర్ర సుధాకర్, పర్చూ రి దుర్గాప్రసాద్, బం డే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, మండలి రామ్మోహన్రావు, షేక్ బాబావాలి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కనపర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు చేశారు. పూతబోయిన శ్రీనివాసరావు, వేముల వేలాద్రి, గంటా గాంధీ, బండే వెంకటేష్, పిల్లి మల్లికార్జున రావు, కాగిత శివ ప్రసాద్, వేముల పల్లి రాజేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కనక పర్తి శ్రీనివాసరావు 57వ జన్మదిన వేడుకలను మండల టిడిపి అధ్యక్షులు మోర్ల రాంబాబు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఘనంగా నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ కష్ణకుమారి ఎంపిటిసి సభ్యులు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు మోర్ల ప్రసాద్, షేక్ నబీ ఘోరీ,, మార్ల శివ పాల్గొన్నారు.

వృద్ధురాలిని దత్తత తీసుకున్న పారిశుధ్య కార్మికురాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : సంపన్నులు నిరుపేదలకు చేయూతనివ్వాలనే ఆశయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకంలో మార్గదర్శకురాలుగా భాగస్వామ్యం కావడానికి ప్రభుత్వ పాఠశాలకు చెందిన పారిశుధ్య కార్మికురాలు ముందుకు వచ్చింది. చల్లపల్లి మండలం,పురిటిగడ్డ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న పల్లికొండ హేమలత పి4 యాప్ లో మార్గదర్శకురాలిగా తన పేరును నమోదు చేసుకొని పురిటిగడ్డ దళితవాడకు చెందిన చర్ల కనికరం అనే వృద్ధురాలిని దత్తత తీసుకుంది.తన పేరును నమోదు చేసుకున్న రోజే హేమలత సదరు వృద్ధురాలి ఇంటికి వెళ్లి ఆమెకు నిత్యవసర సరుకులను ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ సమక్షంలో అందచేయగ హేమలత సేవాభావాన్ని సురేష్ బాబు అభినందించారు.

పంటకాల్వలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం నిమ్మకూరు ఛానల్ కింద చినముత్తేవి చక్రధర కాలనీ పక్కనున్న పంట కాలువ నుండి దిగువ పొలాలకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న రైతాంగం శుక్రవారం పామర్రు నియోజవర్గం శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ని కలిసి ఇబ్బందులను తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నీటి సంఘం కష్ణా జిల్లా వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్ ద్వారా పొక్లైన్ ఏర్పాటుచేసి శనివారం పంట కాలవ పూడికలు తీయించి సమస్యను పరిష్కరించినందుకు ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో రైతులు క్రోవి సూర్యనారాయణ, అందే ధర్మారావు, భోగాది వెంకటేశ్వరరావు, రావూరి రమేష్, కోలాంటి కిషోర్ తదితరులు ఉన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** లోయర్ పుల్లేరు కాలువ పై రైల్వే బ్రిడ్జి దగ్గర తూడు గుర్రపు డెక్క ను ప్రొక్లైన్ సహాయంతో ఇరిగేషన్ అధికారులు శనివారం తొలగింపు చర్యలు చేపట్టారు. సాగునీరు రైతులకు సక్రమంగా అందేందుకు అడ్డంగా ఉన్న తోడును, గుర్రపు డెక్కన్ తొలగింపు చర్యలు చేపట్టినట్లు ఇరిగేషన్ వి. రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. లాక్ సూపర్డెంట్ ఎం వెంకటేశ్వరరావు, నీటి సంఘం సభ్యులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి :** మురుగు కాలువ పూడిక తీత పనులలో టిడిపి సీనియర్ నాయకులు డిసి చైర్మన్ దిలీప్ కుమార్ స్వయంగా పాల్గొని కూలీ అవతారం ఎత్తారు. చల్లపల్లి పడమర వీధి బండి కోడూరు రేవులో చెత్తాచెదారం గుర్రపుడెక్కు అడ్డుపడటంతో నీటిపారుదల జరగకపోవడంతో దిలీప్ కుమార్ స్వయంగా కర్ర సాయంతో మురుగు కాలువలో దిగి చెత్తాచెదారం తూము వద్దకు చేర్చగా జెసిబి చెత్తను తొలగించింది.ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మోపిదేవి ఆలయం అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి దేవస్థానం అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం మోపిదేవి దేవస్థానంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ దివీస్ ల్యాబ్ వారు ఈ దేవస్థానం భక్తుల కోసం కాటేజ్ నిర్మించాలని కోరారు. దేవస్థానానికి వచ్చే భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా దేవస్థానం అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోరిక మేరకు దేవస్థానం ఆవరణలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం టీటీడీ మండపంలోకి మార్చి, ఇక్కడ నిర్వహిస్తున్న అన్నప్రాసన, అక్షరాభ్యాసం, పాల పొంగళ్ళు, చెవులు కుట్టే సేవలను దేవస్థానం ప్రాంగణంలోకి మార్చనున్నట్లు వివరించారు. దేవస్థానం దినదిన ప్రవర్ధమానంగా పెరుగుతున్న నేపథ్యంలో మరింతగా అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కోనేరు ప్రాంగణంలో భక్తుల కోసం చేపట్టిన వసతి గదుల కాంప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కావచ్చినట్లు తెలిపారు. భక్తుల కోసం టాయిలెట్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. మరిన్ని అభివద్ధి పనులు చేపట్టి భక్తులకు ఉత్తమ సౌకర్యాలు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, దేవాలయ సమితి కమిషనర్ కార్ నిర్వహణ అధికారి దాసరి శ్రీరాము వరప్రసాద రావు, దివిస్ లేబరేటరీ ప్రతినిధులు, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ జల ప్రసాదం వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని మండలి బుద్ధప్రసాద్ అభినందించారు. శనివారం ఆయన మంచినీటి ప్లాంట్లను ప్రారంభించారు. ఆలయానికి చెందిన కోనేరులో, అలాగే టీటీడీ కళ్యాణ మండపంలో దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళీకష్ణ సహకారంతో 32 లక్షలతో జల ప్రసాదం పేరిట ఆర్వో వాటర్ ప్లాంట్లను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు.

మోటారు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలో పలుచోట్ల ఆక్వా చెరువులపై మోటర్‌లు దొంగతనం చేస్తున్న ముఠాని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొంగిలించిన మోటర్లు శుక్రవారం అవనిగడ్డ తీసుకు వెళుతున్న పిట్టలంక గ్రామానికి చెందిన శీలం కల్యాణ్ రాయ్, బావిశెట్టివారిపాలెం గ్రామానికి చెందిన సింగంశెట్టి సాయి శ్రీనివాసరావులను విశ్వనాథపల్లి గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నట్లు శనివారం కోడూరు ఇన్చార్జి ఎస్ఐ రాజేష్ తెలిపారు. వారివద్ద రూ 1,35000 విలువగల 12 మోటర్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు.

వైసిపి గుడివాడ పట్టణాధ్యక్షులు శ్రీను అరెస్టు

శ్రీనును అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-గుడివాడ : వైయస్ఆర్ పార్టీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీనును 1టౌన్, రూరల్ సిఐలు శ్రీనివాస్, సోమేశ్వరరావులు అరెస్టు చేశారు. శనివారం సాయంత్రం స్థానిక భాస్కర్ థియేటర్ సమీపంలోని అరపేటలోని వైసిపి వింగ్ అధ్యక్షుడు అడబాల అప్పారావుకు చెందిన స్థలంలో పట్టణా వైసిపి లీడర్లు, కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ ఈ సమావేశానికి పర్మిషన్ ఇవ్వలేదని, పట్టణంలో యాక్ట్ 30 అమలులో ఉందని చెప్పినప్పటికి పట్టించుకోలేదన్నారు.

యువతి మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో కూటమి సీనియర్ నాయకులు గాజుల మురళీకష్ణ(భుట్టో) కుమార్తె లాస్య(21) మృతి పట్ల ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దంపతులు నివాళులర్పించారు. శనివారం మధ్యాహ్నం వారి స్వగ్రామం వేకనూరు శివారు గాజులవారిపాలెంలో ఆమె భౌతిక కాయాన్ని బుద్ధ ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు సందర్శించి నివాళులర్పించారు. లాస్య మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అదేవిధంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, జనసేన నాయకులు గుడివాడ శివరావు తదితరులు కూడా లాస్యకు నివాళులర్పించారు. కాగా అశ్వరావు పాలెం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ రేపల్లె వీరరాఘవయ్య భార్య రేపల్లె శేషు కుమారి మృతి చెందగా వారి కుమారుడు మాజీ సర్పంచ్ రేపల్లె బసవపు అన్నయ్య(వాసు)లను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు.

క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శనివారం సందర్శించారు. దీనిలో భాగంగా టీబీ ముక్త భారత అభియాన్ ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ కార్యక్రమంపై ప్రజలకు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ శ్రీదేవి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డెవలప్మెంట్ ఇన్చార్జి ప్రసాద్, మరియు టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ క్షయ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఇది ఒక అంటువ్యాధి అన్నారు. ఏ వ్యక్తికైనా రెండు వారాల నుంచి దగ్గు జ్వరం రావడం చాతిలో నొప్పి సాయంత్రం పూట చెమట పట్టటం ఒక్కొక్కసారి దగ్గినప్పుడు రక్తం పడటం ఆకలి మందగించడం శరీరం క్రమేపి బరువు కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగించొద్దని వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలకు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లను ఇళ్లకు ఏర్పాటు చేయవద్దని కోరుతూ గవర్నర్‌పేట

విద్యుత్ కార్యాలయం ఎ.ఇకి సిపిఎం నాయకులు శనివారం వినతిపత్రంతో పాటు వ్యక్తిగత అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడారు. సింగ్‌నగర్, మధురానగర్, అయోధ్యనగర్, గవర్నర్‌పేట, అంబేద్కర్‌కాలనీ, సూర్యారావుపేట తదితర ఏరియాల్లో ఇళ్లకు బిగించిన స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ వినియోగదారులను కలుపుకొని ధర్నాలు, నిరసనలు తెలపడం జరుగుతుందన్నారు. ప్రజల వ్యతిరేకతను గుర్తించి, విద్యుత్ శాఖ అధికారులు స్మార్ట్‌మీటర్ల బిగించే ప్రక్రియకు ఫుల్‌స్టాప్ పెట్టాలని, బలవంతంగా ఏర్పాటు చేస్తే ప్రజలను కలుపుకొని ఉద్యమించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు వై. సుబ్బారావు, స్థానిక నాయకులు కె.గురుమూర్తి, బి.లక్ష్మణరావు, కె.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. **వత్సవాయి :** పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిఐటియు మండల కార్యదర్శి ధారా నాగేశ్వరావు, సిపిఎం మండల కార్యదర్శి గురవయ్య అన్నారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు పెంచిన సర్‌ఛార్జీలకు నిరసనగా పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జి పెద్దిరాజు తురక కొండలు తెల్ల పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై వర్క్‌షాప్

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : ప్రైమ్ మినిష్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్‌పై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని వివిధ బ్యాంకు మేనేజర్లు తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా స్థిరమైన ఆదాయం పొందొచ్చని, బ్యాంకుల ద్వారా అనేక రకాల రుణాలు మంజూరు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. విజయవాడ భవానీపురంలోని ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ బ్యాంకుల మేనేజర్లు, పథకాలపై అవగాహన కల్పించే అధికారులు హాజరయ్యారు.

పేరకలపాడు అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - కంచికచర్ల: కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజకు ఆ గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక విజ్ఞప్తి చేశారు. శనివారం పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ పేరకలపాడు పొరుగున ఉన్న పొన్నవరం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా సర్పంచ్ మన్నే సాత్విక కమిషనర్‌ను కలిసి తమ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో వాటర్ ట్యాంక్, సైడ్ డ్రైనేజీ (మురికి కాలువ) నిర్మాణానికి నిధుల మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరిన దరిమిలా, తక్షణం స్పందించిన కమిషనర్ జిల్లా సిఇఓతో పాటు అధికారులకు ఈ మేరకు తగిన సూచనలు చేశారు.

బోరు పంపు ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : స్థానిక కల్వరి జీవం మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం వద్ద జిఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోరు పంపును పెనుగంచిప్రోలు ఎస్ఐ ఎంఎస్‌కె.అర్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎస్ఎస్ సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సెట్టిపోగు రాము, సమస్త నిర్వాహకులు జాన్ పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అబ్దుల్ దరియా మాట్లాడుతూ ప్రభుత్వాలు అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా పునర్ శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బాణావత్ మోత్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాధా కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమ్మె శనివారం నాటికి 25వ రోజుకు చేరింది. నగర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కార్మికులతో పాటు వేలాది మంది పారిశుధ్య కార్మికులు, క్లాప్ ఆటో కార్మికులు పాల్గొన్న ఈ ఆందోళనలో జీతాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గత 17 రోజుల సమ్మె కాలపు జీవో కాపీలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, క్లాప్ ఆటో డ్రైవర్ల 2 నెలల ఈ ఎస్ ఐ ,పి ఎఫ్ బకాయిలు చెల్లించాలంటూ కార్మికులు చేసిన నినాదాలు మారుమ్రోగాయి. కార్మికులనుద్దేశించి యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ 25 రోజుల నుంచి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని వివిధ రూపాల్లో సమ్మె చేస్తుంటే వాటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం, అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గమని దుయ్యబట్టారు. విధులకు గైర్హాజరనే పేరుతో విఎంసి అధికారులు కార్మికులకు షోకాజ్ నోటీలు జారీ చేస్తూ వారిని బెదిరించడానికి పూనుకుంటే సిఐటియు, మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి నోటీసులు కార్మికులకు కొత్తేమి కాదని అన్నారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్ జ్యోతి బస్సు, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి ప్రవీణ్, నగర కోశాధికారి డి స్టీఫెన్ బాబు, టీ తరపుతమ్మ మన్నెం బుజ్జమ్మ విజయలక్ష్మి దుర్గారావు టీ చిన్న దుర్గాప్రసాద్, నాగరాజు శ్రీరామదాసు వి సాములువివిధ సెక్షన్ల ముఖ్య బాధ్యులు పాల్గొన్నారు. **తిరువూరు :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ మద్దతు తెలిపింది. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ సభ్యులు ఆకుల రవి, మోటూరి చింతయ్య, పంతంగి శ్రీని వాసరావుతో కలిసి నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మి కులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించి సమ్మెకు మద్దతు ఇచ్చారు. **ఇబ్రహీంపట్నం :** రాష్ట్ర వ్యాప్తంగా కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 7 వ రోజు సమ్మె కొనసాగింది. ఉదయం మున్సిపల్ కార్మికులు కొండపల్లి మచ్చర్ పాయింట్ టెంట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జీతాలు పెంచాలని లేని పక్షంలో సమ్మె ఉధతం చేస్తామని హెచ్చరించారు. కమిషనర్, వైస్ చైర్మన్ రాక కొండపల్లి సమ్మె శిబిరం వద్దకు చేరుకుని పారిశుధ్య కార్మికుల సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి టౌన్ కమిటీ సభ్యులు ఎ విఠల్ రావు, కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు సెక్రటరీ జి.సురేష్, ఉపాధ్యక్షులు దేవుళ్ళు, రమణ, పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు శనివారం మున్సిపల్ కార్యాలయం నుండి కళ్ళకు గంతలు కట్టుకొని ర్యాలీగా బయలుదేరి గాంధీ సెంటర్ గాంధీకి వినతిపత్రం ఇస్తు నిరసన తెలియజేస్తూ మొరపెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా సి ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ , మద్దతు తెలిపారు.

విజయవాడలోని సమ్మెలో మాట్లాడుతున్న కాశీనాథ్

ఎనర్జీ అసిస్టెంట్ల ధర్నా

ధర్నా చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ : జెఎల్ఎం గ్రేడ్-2 (ఎనర్జీ అసిస్టెంట్లు) సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పలువురు నాయకులు హెచ్చరించారు. విద్యుత్ సంస్థలో 2019 అక్టోబర్ నుండి పనిచేస్తున్న జెఎల్ఎం గ్రేడ్-2 (ఎనర్జీ అసిస్టెంట్లు) సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ సర్కిల్ కార్యాలయం వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు) (సిఐటియు) రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా జరిగింది. ధర్నా అనంతరం విద్యుత్‌శాఖ అధికారులకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యతా-పోరాటం ద్వారానే జెఎల్ఎం గ్రేడ్-2 (ఎనర్జీ అసిస్టెంట్లు) సమస్యలు పరిష్కమవుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో జెఎల్ఎం గ్రేడ్-2లకు జరిగిన నష్టాన్ని కూటమి ప్రభుత్వం సరిచేయాలన్నారు. రీజనల్ అధ్యక్షులు ఎల్.రాజు మాట్లాడుతూ సంస్థలో 24 /7 వినియోగదారులకు సేవలందిస్తూ రెవెన్యూ వసూళ్ళలో ముఖ్య భూమిక పోషిస్తున్న జెఎల్ఎం గ్రేడ్-2 సమస్యలు పరిష్కారం పట్ల యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. రీజనల్ కార్యదర్శి కనక లింగేశ్వరరావు, యూనియన్ ఎపిసిపిడిసిఎల్ కమిటీ అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యూనియన్ స్థాపించిన నాటి నుండి అనేక పోరాటాల ఫలితంగా విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్, కాంట్రాక్టు కార్మికులను వేలాదిమంది నుండి సంస్థలో రెగ్యులరైజ్ చేయించినట్లు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ సిటీ అద్యక్షులు కె.దుర్గారావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజనల్ కార్యదర్శి పి.అనిల్ కుమార్, ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా జెఎల్ఎం గ్రేడ్-2 కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలో ని ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి, మండల రెవిన్యూ అధికారి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ ఈపిఓఎస్, గోడౌన్‌లో స్టాకు తనిఖీ చేశారు. ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలని, ప్రతి బ్యాగు కూడా ఈ పాస్‌లో ఎంట్రీ చేయాలని, గోడౌన్లో స్టాక్‌కి, రిజిస్టర్‌కి వ్యత్యాసం ఉండకూడదని డీలర్లకు సూచన ఇచ్చారు. ఎమ్.ఆర్.పి ధరలకు మాత్రమే ఎరువుల్ని విక్రయించాలని, అధిక ధరలకు చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 20 శాతం ఎరువులు వాడకం తగ్గించి వాడాలని రైతులకు సూచించారు. తనిఖీలో స్థానిక తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

విజయవాడ బస్టాండ్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఆవరణలోని గార్డెన్స్‌లో పిచ్చిచెట్లు, ముళ్లకంప, చెత్త, ఇతర వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని కార్మికులతో శనివారం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై కార్మికులు, ఉద్యోగులతో డిప్యూటీ సిటిఎం సిహెచ్ పవన్‌కుమార్, ఎటిఎం బి.శ్యామ్ ప్రసాద్‌లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిటిఎం మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా, దేశ స్థాయిలో ఎంతో ప్రతిష్ట కల్గిన పిఎన్ బస్‌స్టేషన్ పరిశుభ్రత-పచ్చదనానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా బస్టాండ్ ఆవరణలో మొక్కలు పెంచడం, శానిటేషన్ మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ప్రయాణికులు, కార్మికులు, ఉద్యోగులు కూడా బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచడానికి అవగాహన కల్గి తమ వంతుగా సహకరించాలని కోరారు. ఆయా స్టాల్స్‌లో విక్రయిస్తున్న తినుబండారాలు, ఇతర సరుకులపై ఎంఆర్‌పి కన్నా అధికంగా వసూలు చేసినా నోటీసులిస్తున్నామని అన్నారు. అదనపు ధరలకు విక్రయించినట్లయితే బాధిత ప్రయాణికులు స్టేషన్ మేనేజర్ నెంబర్ 9959225467కు ఫోన్ చేయాలని కోరారు. ఈ నెంబర్‌ను ప్రతి షాపుకు అంటించడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఫిర్యాదులు అందినా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ సుధామాదూరి, టిఐలు, కంట్రోలర్స్ పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్ :** ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణం కలుషితమవడమేకాకుండా రానున్న రోజుల్లో మానవ జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఈఎస్ఐ

గుణదల ఇఎస్ఐలో మొక్క నాటుతున్న దృశ్యం

గుణదల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. జ్యోతి హెచ్చరించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈఎస్ఐ గుణదల ఆసుపత్రిలో శనివారం పరిసరాలను శుభ్రంచేసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. ఆసుపత్రి పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించారు. సివిల్‌సర్జన్ (స్పెషలిస్టు) డాక్టర్ పద్మ మొక్కలను నాటారు. ఆర్‌ఎంఓ డాక్టర్ సుబ్బారెడ్డి, స్పెషల్ సర్జన్ డాక్టర్ రవికుమార్, ఆఫీసు సూపరింటెండెంట్ ప్రగతి, నర్సింగ్ సూపరింటెండెంట్ ఐ. శ్యామల, హెడ్‌నర్సు సువర్ణ, సుధారాణి, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి శేషయ్య తదితరులు పాల్గొన్నారు. దుర్గాపురంలోని ఈఎస్ఐ టౌన్, ఈస్ట్ డిస్పెన్సరీలో కూడా ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. **జగ్గయ్యపేట :** పట్టణంలో పురపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛ ఆంధ్ర - సురక్షిత ఆంధ్ర' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. గుడ్డ సంచులనే వాడాలని తెలిపారు. **తిరువూరు :** తిరువూరు డివిజన్ అధికారిణి కె.మాధురి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అవగాహన కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. చైర్ పర్సన్ కోలికపోగు నిర్మల కమిష నర్ కె. మనోజతో కలిసి మొక్కలు నాటారు. అనం తరం విద్యార్థులతో కలిసి పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. **మైలవరం :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక లక్కిరెడ్డి బాల్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రకృతి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. **నందిగామ :** నందిగామలో స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా, ప్లాస్టిక్ రహిత పట్టణ లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజ్ పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిధిలోని పేరకలపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఎన్‌టిటిపిఎస్ కాలనీలలో, డి.ఎ.వి పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చీఫ్ ఇంజినీర్ పి.శివ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ పి.శివ రామాంజనేయులు మాట్లాడారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలి

మాట్లాడుతున్న గండికోట సమ్మక్క

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికులకు ఉచితంగా గ్యాస్ బండలు సరఫరా చేయాలని ఏపీ మధ్యాహ్నం భోజన పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గండికోట సమ్మక్క డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో వంట ఏజెన్సీ కార్మిక సంఘం గన్నవరం మండల మహాసభ సంఘ అధ్యక్షురాలు కుమారి అధ్యక్షతన జరిగింది. అనంతరం సమ్మక్క మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ హైస్కూళ్లలో వంట చేయడానికి రోజుకు ఒక బండ ఖర్చు అవుతుందని, ఎలిమెంటరీ పాఠశాలల్లో ఐదు రోజులు గ్యాస్ బండ వస్తుందన్నారు. ఈ గ్యాస్ బండ్ల కయ్యే ఖర్చు వంట ఏజెన్సీ కార్మికులు భరించాల్సి వస్తుందని, ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కూడా ఈ గ్యాస్ బండలకే ఖర్చు కు చాలడం లేదన్నారు. అందువల్ల ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ బండలు సరఫరా చేయాలన్నారు. కార్మికులకు యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ప్రమాద భీమా సదుపాయం కల్పించాలన్నారు. సంవత్సరాల తరబడి వంట చేయడం వల్ల ఆరోగ్య సమస్యలకు లోనై చనిపోతున్న పరిస్థితి ఉందన్నారు. వంట ఏజెన్సీ కార్మికులందరూ పేద కుటుంబాలకు చెందినవారు కావడంతో వారికి భీమా సదుపాయం కల్పిస్తే చేయూతగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : వంట ఏజెన్సీ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలుగా జి. సుందరమ్మ, ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా లలిత కుమారి, కోశాధికారిగా సుబ్రహ్మణ్యం, మరో 10 మందితో కమిటీ ఏర్పడింది. అదేవిధంగా స్కూలు పారిశుద్ధ్య కార్మికుల అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్. పద్మ కుమారి, కార్యదర్శిగా మల్లేశ్వరి, కోశాధికారిగా వేమూరి సుజాత, మరో ఐదుగురితో కమిటీ ఎన్నికయింది.

మొక్కల పెంపకంతో ఆయుష్షు పెరుగుదల

- కెయు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

మొక్కలు నాటుతున్న విసి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మొక్కలు ఎక్కువగా పెంచుతూ వాటికి దగ్గరగా మంచి గాలి పీల్చుకోవడం ద్వారా జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. స్వర్ణాంధ్రా... స్వచ్ఛాంధ్రా కార్యక్రమం లో భాగంగా శనివారం ప్లాస్టిక్ వాడకం వల్ల ఒనగూరుతున్న నష్టాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు ఇంట్లో కంటే ఎక్కువ సమయం ఇక్కడే వెచ్చిస్తున్నందున ఒక్కో విద్యార్థి ఐదు మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పది వేల మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తద్వారా విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని గ్రీన్ క్యాంపస్‌గా మార్చే ప్రయత్నాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ఎన్ సీ సి విద్యార్థులు, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ఎన్ సి సి అధికారి డా రామశేఖర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ గోపి, ఇంజనీర్ బసవేశ్వరబాబు పాల్గొన్నారు.

శోభన్‌బాబును అభినందిస్తున్న ఎంఎల్ఎ వర్ల

పామర్రు మార్కెట్ యార్డు చైర్మన్‌గా శోభన్‌బాబు

ప్రజాశక్తి - పామర్రు: మండలపరిధిలోని జుజ్జవరం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు జన్ను శోభన్‌బాబు పామర్రు మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. జన్ను శోభన్ బాబు1995లో గ్రామ సర్పంచ్ గా1988లో పాల సొసైటి ప్రెసిడెంట్‌గా 2005లో జుజ్జవరం గ్రామ వ్యవసాయ సొసైటీ (పాక్స్) ప్రెసిడెంట్గా 1995 నుండి 2014 వరకు గ్రామ టీడీపీ అధ్యక్షులుగా 2015 నుంచి ఇప్పటి వరకు టీడీపీ రాష్ట్ర బీసీ రాష్ట్ర కార్యదర్శిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శోభన్ బాబును శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కార్యదర్శి ఈడే నాని,పామర్రు పట్టణ అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మంతెన రామాంజనేయులు, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి చాట్ల పెద రమేష్, సీనియర్ నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలి : రైతుసంఘం

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఉచిత పంటల భీమా పథకం ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన బంటుమిల్లిలో గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉచిత పంటల భీమా పథకం ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించేదని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం ఎకరా వరికి రూ.830 రూపాయల చెల్లించాలని అంటోందన్నారు. కానీ రైతులు, కౌలు రైతులు గత పంట మినుముల ధరలు క్వింటాలుకు 6,700 రూపాయలకు పడిపోవడం వల్ల అమ్ముకోలేక ఆర్థికఇబ్బందులలో ఉన్నందునా రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా పథకం ప్రీమియాన్ని చెల్లించాలని కోరారు. అలాగే మినుములను ప్రభుత్వ నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయించాలని, డిఎపి ప్రస్తుత మార్కెట్లో అందుబాటులో లేనందున ఇతర కాంప్లెక్స్ ఎరువులతో పాటు యూరియా , మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను ప్రాథమిక సహకార సంఘాల ద్వారా , ఇతర ఎరువుల దుకాణాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనలతో శనివారం మొవ్వ మండలం కూచిపూడిలోని రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 22 మంది పాల్గొని రక్తాన్ని అందించారు. కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖ, మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని మొవ్వ మండల తహసిల్దార్ కే. మస్తాన్ ప్రారంభించారు. ప్రభుత్వ అధికారులు, మొవ్వ సబ్ బ్రాంచ్ సిబ్బంది, సిలికాన్ ఆంధ్ర సిబ్బంది రక్తదానం చేశారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి కొండపల్లి రాం బాలాజీ, మేనేజింగ్ కమిటీ మెంబర్ కొత్తగుండు రమేష్, జిల్లా కార్యదర్శి భవిరి శంకర్నాథ్, మొవ్వ సబ్ బ్రాంచ్ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ శివరామయ్య పాల్గొన్నారు.

తడి పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు : తడి చెత్త పొడి చెత్త సేకరించడంలో బాధ్యతగా ఉండాలని గ్రామపంచాయతీ కార్మికులకు ఈవో పీఆర్డీ దిలీప్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తేలప్రోలులో చెత్త సేకరణ సందర్భంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని గ్రామ స్తులను ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.దిలీప్ కుమార్ మాట్లాడుతూ చెత్త సేకరణకు రోజు మార్చి రోజు పంపిస్తున్నామని ఆ విధంగా సేకరించడం లో ఏదైనా ఇబ్బందులు ఉంటే పంచాయతీ కార్యాలయం నకు సమాచారం ఇవ్వాలన్నారు.

బందరులో జిఆర్‌టి జ్యుయలర్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రముఖ వజ్రాభరణాలు, బంగారు నగలు విక్రయ సంస్థ జిఆర్టి జ్యుయలర్స్ శనివారం మచిలీపట్నం వేదిక ఫంక్షన్ హాల్ నందు ప్రదర్శన, అమ్మకాల కౌంటర్ ప్రారంభించింది. మచిలీపట్నం ప్రజల నుంచి స్పందన విశేషంగా లభిస్తున్నట్లు మార్కెటింగ్ సూపర్వైజర్ ఏ శేఖర్ తెలియజేశారు. మార్కెటింగ్ విభాగం సిబ్బంది బంగారు నగలు కొనే కస్టమర్లకు జిఆర్టి జ్యువెలర్స్ అందిస్తున్న పథకాల గురించి వివరించారు. బంగారు నగలు కొనుగోలుపై 18 శాతం విఎ వరకు తరుగు లేకుండా విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం వలన కొనుగోలుదారులకు విశేష ప్రయోజనం లభిస్తుందని చెప్పారు. వజ్రాల ఆభరణాలపై ధరలో 15 శాతం రాయితీ, తయారీ చార్జీలలో 60 శాతం రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. వెండి నగల సంబంధించిన వస్తువులపై 50 శాతం వి ఎ వరకు తరుగు చార్జీలు లేకుండా విక్రయిస్తున్నట్లు చెప్పారు. యాంటిక్ వెండి ఆభరణాలపై తయారీ ధరలు తరుగు లపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలియజేశారు. జిఆర్టి గోల్డెన్ ఎలెవెన్ ఫ్లెక్సీ పథకంలో పొదుపు చేసే వినియోగదారులకు 11 వాయిదాలలో సేకరించిన మొత్తానికి నెలనెలా ఉన్న బంగారం ధరలను బట్టి గ్రాముల్లో కేటాయించబడిన బంగారం 11వ నెల చివర్లో వారికి ఇష్టమైన ఆభరణాలు ఎంచుకునే విధంగా అందజేస్తామన్నారు.

చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ ఇమ్రాన్

మానసిక ఉల్లాసానికి హాస్యం దివ్యౌషధం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మానవ సమాజం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో హాస్య నాటికలు మరిన్ని రావాలని ప్రపంచ రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అన్నారు. భావ తరంగిణి ఆధ్వర్యాన స్థానిక మహతి కళావేదికలో శనివారం సాయంత్రం హాస్య లఘు నాటికల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ ఎన్నో రకాల ఒత్తిడిలకు గురవుతూ జీవితాన్ని సాగిస్తున్న నేపథ్యంలో ఇటువంటి హాస్య నాటికలు మానసిక ఆనందాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. మానసిక ఉల్లాసానికి హాస్యం దివ్య ఔషధమని ప్రతి ఒక్కరూ జీవితంలో హాస్యాన్ని ఆస్వాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన హాస్య స్కిట్స్ అందరిని ఆకట్టుకున్నాయి. భవిష్య రచన దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ స్కిట్స్‌లో దండిబోట్ల దత్తాత్రేయ శర్మ, ఆర్ .సత్యనారాయణ, ఏ.ఎన్.ఎం ప్రసాద్, రావినూతల వెంకటేశ్వరరావు, వై. శ్రీ రామ్ శ్రీమతి పి శాంతి లు అద్భుతంగా అభినయించి అందరినీ కడుపుబ్బ నవ్వించారు. మహమ్మద్ బేగ్ పెళ్లికూతురుగా స్త్రీ వేషంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ టి. పెద్దిరాజు, ప్రముఖ న్యాయవాది సాహితి మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, శ్రీ సరస్వతీ కళా సమితి అధ్యక్షులు సి శేషాచార్యులు, డాక్టర్ బి. ధన్వంతరి ఆచార్య జి. రామ్ బ్రహ్మం లు పాల్గొన్నారు

చెత్త సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ శనివారం పరిశీలించారు. మండలంలోని పెంజెంద్ర గ్రామంలో ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త సేకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారు చేయు కేంద్రం వద్దకు వెళ్లి పరిశీలించి తగు సూచనలను వివరించారు. గ్రామంలో సురక్షిత మంచినీటి సరఫరా విధానాన్ని పరిశీలించి సురక్షిత మంచినీటిని ప్రజలకు అందించాలని పంచాయతీ సిబ్బందికి తెలిపారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఏజేయల్ నరసింహారావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సర్వీస్ పునరుద్ధరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర విభజన తరువాత నిలిచిన ఆర్టీసీ బస్సు సర్వీసు చింతిర్యాల గ్రామానికి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రజల ఆకాంక్షను గుర్తించిన జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యక్తిగతంగా ఆర్టీసీ అధికారులతో చర్చించి, వారి చొరవ తీసుకుని ఈ సేవను మళ్లీ అందుబాటులోకి తీసుకువచ్చారు. శనివారం జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోలో నూతన బస్సును ఎమ్మెల్యే రాజగోపాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కొత్త బస్సు హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మల్లారెడ్డిగూడెం మండలంలోని దొండపాడు, శోభనాద్రిగూడెం, మల్లారెడ్డిగూడెం మీదుగా చింతిర్యాల వరకు నడవనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ఈ సర్వీసు పునరుద్ధరించబడిన నేపథ్యంలో దొండపాడు, శోభనాద్రిగూడెం, మల్లారెడ్డిగూడెం, చింతిర్యాల గ్రామాల ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి- నందిగామ : ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామ మండలం ఆశ వర్కర్స్ యూనియన్ మహాసభ ఎస్ టి యు భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కమల మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని, సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని, ఆశ వర్కర్ల కు వయో పరిమితి 62 పెంచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ పాల్గొన్నారు. అనంతరం మహాసభ నూతన కమిటి లింగాలపాడు పిహెచ్ సి అధ్యక్షురాలుగా మన్నెం తిరుమలదేవి ఎన్నుకున్నారు. కార్యదర్శిగా వి.వనజ, కోశాధికారిగా ఎమ్.కవిత నూతన కమిటీగా ఎన్నుకున్నారు. గోళ్ళమూడి పిహెచ్‌సి నూతన అధ్యక్షురాలుగా కె.మార్తమ్మ, కార్యదర్శి బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.సునిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టీబీపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం 51వ డివిజన్ ఆంజనేయ వాగు కొండ ప్రాంతంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో టిబి వ్యాధి పట్లఅవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 51 వ డివిజన్ కార్పొరేటర్ మారుపిల్ల రాజేష్ పాల్గొన్నారు. డాక్టర్ సల్మా ఖాతన్ మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు మరియు చికిత్స గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సిబ్బంది, ఆశాలు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సై టీబీ టెస్ట్‌లను 20 మందికి నిర్వహించారు. **జగ్గయ్యపేట :** పిఎం టివి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గౌరవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ పాఠశాల స్టూడెంట్స్‌కి క్షయ వ్యాధి లక్షణాలు టెస్టింగ్, చికిత్స విధానం జాగ్రత్తలు వివరించారు.

నేడు దుర్గగుడి అంతరాలయ దర్శనం రద్దు

ప్రజా శక్తి,- విజయవాడ సిటీ : ఆషాఢ మాస సారె సమర్పణ పురస్కరించుకొని గత 15 రోజుల నుండి నెలకొన్న రద్దీ వాతావరణం అనుసరించి ఈ ఆదివారం ఉదయం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3వరకు కనకదుర్గమ్మవారి దర్శనం నిమిత్తం అన్ని దర్శనం టికెట్ కౌంటర్స్ మూసి వేసి టికెట్ విక్రయాలు నిలుపుదల చేస్తున్నట్లు ఈవో శీనా నాయక్ తెలిపారు.

కొండపల్లిలో వక్ఫ్ ఆస్తులను పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థిరమైన ఆదాయం పెంచే విధంగా అభివద్ధి కి చర్యలు చేపట్టనున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ శుక్రవారం పలు వక్ఫ్ ఆస్తులను పరిశీలించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3.21 ఎకరాల వక్ఫ్ భూమిని పరిశీలించారు. ప్రస్తుతం అందులో 1.4 ఎకరాల భూమి ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ పరిధిలో ఉన్న వక్ఫ్ బోర్డు భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, స్థానిక ప్రాధాన్యం, భవిష్యత్తు అవకాశాలు దృష్టిలో పెట్టుకొని సదరు భూమిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించామని, వక్ఫ్‌బోర్డ్‌కు స్థిరమైన ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూర్తి విచారణ చేయించి నివేదిక తయారు చేయిస్తామని తెలిపారు.

ఏడు నెలలుగా అందని వేతనాలు

అప్పులతోనే జీవనం - అర్ధాకలితోనే కార్మికుల జీవనం

నిరసన కార్యక్రమం చేస్తున్న కార్మికులకు మద్దతు తెలుపుతున్న సిఐటియు జిల్లా నాయకులు ఎం సోమేశ్వరరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గత 3 రోజులుగా పంచాయతీ కార్మికులు తమకు 7 నెలలుగా వేతన బకాయిలు రావడం లేదని వెంటనే బకాయిలు చెల్లించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో కార్మికులకు సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. చిల్లకల్లు గ్రామపంచాయతీలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న 15 మంది కార్మికులకు 7 నెలల వేతన బకాయిలు చెల్లించకపోవడంతో వారు అప్పులు చేసి జీవనం సాగిస్తున్నారు. దీంతో కార్మికులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. జీతాలు రాకపోవడంతో కార్మికులకు కిరాణా షాపుల్లో సైతం సరుకులు అప్పులు ఇవ్వక, ఇంటి అద్దె కట్టలేక, పిల్లలకు పాఠశాల వెళ్ళేటప్పుడు పుస్తకాలు, బట్టలు, పాఠశాలలకు ఫీజులు కట్టలేక కనీసం అప్పులు పుట్టక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.

ఏడు నెలల వేతన బకాయిలు చెల్లించాలి : సోమేశ్వరరావు (సిఐటియు)

'7 మాసాలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు పంచాయతీలో ఆదాయం లేదని, ఆదాయం వచ్చే ప్రాంతాలు జగ్గయ్యపేట మున్సిపాలిటీలో కలిపారు. ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ చెల్లించడం లేదు. కార్మికులు అర్ధాకలితో బతుకుతున్నారు'

అర్ధాకలితో... : మాతంగి మార్తమ్మ (కార్మికురాలు)

'గ్రామపంచాయతీ నుండి మాకు రావాల్సిన వేతన బకాయిలు ఏడు నెల రాకపోవడంతో అర్ధాకలితోనే బతుకుతుఆన్నం. అధికారులుకు అనేకమర్లు కార్మికులు తమ సమస్యలు విన్నవించినా స్పందించలేదు. గత్యంతరం లేని పరిస్థితిలో కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చింది'

కుటుంబాలు గడవటం లేదు : చిన వెంకయ్య (కార్మికుడు)

'నెలలు తరబడి మాకు వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. పంచాయతీ అధికారులు స్పందించి మాకు రావాల్సిన పెండింగ్ వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి'

మున్సిపల్ కార్మికులకు సమానంగా వేతనాలివ్వాలి : రూపన కృష్ణ (పారిశుధ్య కార్మికుడు)

'మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న విధులనే పంచాయితీ కార్మికులుగా మేము కూడా విధులు నిర్వహిస్తుం. మున్సిపల్ కార్మికులకు 21 వేలు జీతం ఇస్తున్నారు. కనీసవేతనాలు, గుర్తింపుకార్డులు, పిఎఫ్, ఇఎస్ఐ, దహన సంస్కారాలకు ఆర్థికసహాయం మొదలగు వాటికి సంబంధించి 6 ఏళ్ళ క్రితం జారీచేసిన 132, 142, 680 జిఓలు నేటికి అమలుకావడం లేదు'

అక్రమంగా తొలగించినవారిని విధుల్లోకి తీసుకోవాలి : నాగలక్ష్మి (కార్మికురాలు)

'గతం నుండి పనిచేస్తున్నవారిని టెండర్లతో సంబంధం లేకుండా విధుల్లో కొనసాగించాలని 2015, 2023లో హైకోర్టు ఇచ్చిన తీర్పును బుట్టదాఖలు చేస్తున్నారు. అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. టెండర్లకు సంబంధించి హైకోర్టు తీర్పును అన్ని స్థాయిల్లో అమలు చేయించాలి'

వేదాద్రి ఎత్తిపోతల పథకం అభివృద్ధికి చర్యలు : ఎంపి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, నందిగామ : మండలంలోని వేదాద్రి గ్రామ సమీపంలోని గల వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని కెడిసిసి బ్యాంక్ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరామ్ రాజగోపాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ 2019 వరకు పనిచేసిన వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం గత ప్రభుత్వ హయాంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. గత ప్రభుత్వ పాలనలో వేదాద్రి ఎత్తిపోతల పథకం మెయింటెనెన్స్ లేక మోటార్ల చెడిపోవడంతో పాటు ఎన్నో వస్తువులు దొంగలించబడాయన్నారు. ఈ ఎత్తిపోతల పథకం మాత్రమే కాదు రాష్ట్రంలో ఉన్న అన్ని ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం మూలన పడేసి రైతులను ఇబ్బంది పాలు చేసిందని అన్నారు. రూ.15 కోట్లతో ఎస్టిమేషన్ వారం రోజుల్లో సిద్ధం కాబోతోందని, ఒక మోటర్ బాగు చేయించడానికి ఎంపి నిధుల ద్వారా రూ.35 లక్షలు విడుదల చేయిస్తున్నానని తెలిపారు.

గొల్లపూడి ఎఎమ్‌సి ఆదర్శంగా నిలవాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఎన్టీఆర్ జిల్లాలోని వ్యవసాయన మార్కెట్ యార్డ్‌ల కంటె గొల్లపూడి ఎ.ఎమ్.సి ఆదర్శంగా నిలవాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శనివారం జరిగిన ఎ.ఎమ్.సి పాలకవర్గ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఎ.ఎమ్.సి చైర్మన్ నర్రా వాసు, వైస్ చైర్మన్ పాల మాధవతో పాటు కమిటీ సభ్యలను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అభినందించారు. అనంతరం చైర్మన్ నర్రావాసు, వైస్ చైర్మన్ పాల మాధవ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ లను పూలమాలతో సత్కరించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు ప్రతిజ్ఞ చేశారు. పాలక వర్గ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ నూతనంగా ఎన్నికైన ఎ.ఎమ్.సి డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు

కొండపల్లి మున్సిపాల్టీ అభివృద్ధికి పాధాన్యత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : చారిత్రక ప్రాధాన్యం కలిగిన కొండపల్లి మున్సిపాలిటీ అభివద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తూ, అన్ని విధాలుగా కొండపల్లిని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులతో శనివారం జరిగిన సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబును సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరానికి ఎంత ప్రాముఖ్యత ఉందో కొండపల్లి ప్రాంతానికి అంతే ప్రాముఖ్యత ఉందన్నారు. తాగునీటి సమస్యతో పాటు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషిచేయాలని పేర్కొన్నారు. కొండపల్లి ప్రాంతం, బస్ స్టేషన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి ముఖ్యమంత్రిని 10 రోజుల్లో కలుస్తామన్నారు. కొండపల్లి కోట ఎక్స్పీరియన్స్ సెంటర్ కోసం ఎంపీ నిధుల నుంచే నిధులు కేటాయించినట్లు తెలిపారు. కొండపల్లిలో నాల్గవ వార్డులో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. అమృత్ 2.0 పథకంలో రూ.57.12 కోట్లు మంజూరైనట్లు ఎంఎల్ఎ వసంత తెలిపారు.

కేడీసీసీ బ్యాంకును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ (కెడిసిసి)ను దేశంలోనే ఉన్నతంగా ఉండేలా తీర్చిదిద్దాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఎ గద్దె రామమోహన్ అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌లోని గుణదల పాత పంచాయితీ ఆఫీసులో ది గుణదల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఎ గద్దె రామమోహన్, జోనల్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, బొప్పన భావకుమార్, అమిశెట్టి వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఈ సహకార పరపతి సంఘాన్ని ముందుకు తీసుకువెళుతున్న పాలక వర్గాన్ని అభినందించారు. జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, గన్నె నారాయణ ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, ఖాతాదారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవరం గ్రామంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం జరిగిన ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంటపాలేనికి చెందిన ఉంగరపు నాగమణి (45) తను పుట్టిన గ్రామమైన గౌరవరం తన తల్లిని చూడటానికి రెండు రోజుల క్రితం వచ్చింది. శనివారం తను జగ్గయ్యపేట తొర్రగుంటపాలెం వెళ్లటానికి జాతీయ రహదారి దాటుతడగా వేగంగా వచ్చిన టిప్పర్ నాగమణిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. మృతురాలికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక భవనం నిర్మించాలని ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో దళితవాడ, వాగుఒడ్డుగూడెంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ఎస్‌సి సామాజిక భవనం నిర్మించాలని మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కి వసంత యువసేన టిడిపి నాయకులు మాతంగి రామారావు, చాట్ల బాబూరావు ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలో ఎస్‌సిలు ఎక్కువగా ఉన్న రెడ్డిగూడెం దళితవాడలో ఎస్సీ సామాజిక భవనం ఎన్ని ప్రభుత్వాలు మారినా కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఎస్‌సి సామాజిక భవన అవసరాన్ని గుర్తించి పూర్తిచేసి ఎస్‌సిల మనోభావాలను కాపాడాలని కోరారు.

విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం నేలకొండపల్లికి చెందిన నూతక్కి చైతన్య మాధవ్ రూ.10,116లు, కొత్తగూడెం జిల్లా మిట్టగూడేనికి చెందిన రాటకొండ కిషోర్, అనూష రూ.10,116 లు అందజేశారు.

ప్లాస్టిక్ వినియోగంతో మానవాళికి పెనుముప్పు : కలెక్టర్

- ప్లాస్టిక్ నివారణపై పలుచోట్ల ర్యాలీలు

గుడివాడలో స్టాల్స్ పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - గుడివాడ : విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకోవడమే కాక, పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుందని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిద్దామన్నారు. తొలుత ప్లాస్టిక్ నియంత్రణపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, అధికారులు, సిబ్బంది, విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ ఎస్.మనోహర్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** పర్యావరణానికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తిపలకాలని ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్‌వి ప్రసాద్ అన్నారు. మండలంలోని పొట్టిపాడు ఉషా రామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా పొట్టిపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని పేపర్,క్లాత్ బ్యాగులను వినియోగించు కోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహరిబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** మూడో శనివారం స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు మండల పరిషత్ అభివద్ధి అధికారి జిఎస్వి శేషగిరిరావు తెలిపారు. పెదఓగిరాల గ్రామంలో జరిగిన స్వచ్ఛత ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల మానవ మనుగడతో పాటు, వన్యప్రాణి ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని, కావున ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా విరమించుకునేలా ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు అలాగే మండలంలోని బోళ్లపాడులోని మండల పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ గంగరత్నం పాల్గొని మాట్లాడారు. **ప్రజాశక్తి-మొవ్వ:** మొవ్వ మండలంలో కూచిపూడిలో శనివారం ఆరోగ్య ఉప కేంద్రంలో స్వచ్ఛభారత్ లో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది మొక్కలు నాటారు. ఆరోగ్య శాఖ సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ కే రామాంజనేయులు, సి హెచ్ ఓ దివ్య, ఏ ఎన్ ఎం సమిత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** ప్లాస్టిక్ కు ముగింపు పలుకుదాం అనే కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగింది. అధ్యాప కులు, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యకులు, అధ్యాపకేతర సిబ్బంది అందరూ కలిసి ప్లాస్టిక్ కుముగింపు పలుకుదాం అంటూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జగన్మోహ నరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.బి .ఆనందకు మార్, వైస్ ప్రిన్సిపాల్ దేవ జయరాజు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం వీకేఆర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణతో పాటు చుట్టు పక్కల ఉన్న చెత్త చెదారం సేకరించి ఒకచోట వేసి దగ్ధం చేశారు. ఆర్. శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సంత రోడ్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు ప్లాస్టిక్ కవర్లు వద్దు కాటన్ సంచి ముద్దు అనే నినాదంతో శనివారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినా రాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** జిల్లాలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కాలుష్యం నివారణకు నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్, బ్రహ్మపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో సైకిల్‌పై పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మనం మన ఇంటి నుండి చేతి గుడ్డ సంచిని తీసుకెళ్లే పాతకాలపు అలవాటును మరల పాటించే విధంగా చిన్న మార్పు రావాలన్నారు. దీంతో ప్లాస్టిక్ వాడకం తగ్గిపోతుందన్నారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, మునిసిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు. మండలం కప్పలదొడ్డి జడ్పీ హైస్కూల్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉయ్యూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అవనిగడ్డలో ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డిసి చైర్మన్ పోతన స్వామి, మాజీ సర్పంచ్ కట్ట మునేశ్వరరావు, మండల పరిషత్ పర్యవేక్షణాధికారి రామకష్ణ, డివైఈవో శేఖర్ సింగ్, ఎంఈఓ సుబ్రమణ్యం, ఈవోపీఆర్డి రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి తోట శ్రీనివాసరావు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి షాప్ కి వెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలంటూ పిలుపునిచ్చి షాపుల వారికి, వినియోగదారులకి గుడ్డ సంచులు ఇచ్చి ప్లాస్టిక్ ను వాడరాదని కోరారు. అదే విధంగా మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతి షాప్ కు వెళ్లి అవగాహన కల్పించారు. గ్రామ కార్యదర్శి బి అనిత, మండల వైస్ ఎంపీపీ పులిగడ్డ విచ్చే శ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన మీద ర్యాలీ నిర్వహించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ దొరబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని ఉయ్యూరు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేష్ అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తోట్లవల్లూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పి.రాధిక, ఎంఈఓ వెంకటేశ్వర రావు, ఎంపీడీవో రవి కాంత్, ఈవోపీఆర్డి వెంకటేశ్వరమ్మ, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనూష కార్యాలయంలోని సిబ్బందికి ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు స్టేన్లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా ఇన్ఛార్జి కలెక్టర్‌గా గీతాంజలి శర్మ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లా కలెక్టర్ డి కె.బాలాజీ ముస్సోరిలో నిర్వహించే శిక్షణకు వెళుతున్న నేపథ్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇంచార్జ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. శిక్షణ నిమిత్తం ఈ నెల 20 తేదీ నుండి ఆగస్టు 16 తేదీ వరకు అనగా సుమారు 27 రోజులు పాటు బాలాజీ శిక్షణలో ఉండనున్న నేపథ్యంలో జిల్లా జాయింట్ కలక్టర్ ఇంచార్జ్ కలెక్టర్ గా వ్యవహరించ నున్నారు. ప్రస్తుతం ఆమె కూడా సెలవులో ఉన్నారు. ఈ నెల 22న విధుల్లో జాయిన్ అయి అనంతరం ఇంచార్జి కలక్టర్ గా బాధ్యతలు చేపడతారు.

సీనియర్ జర్నలిస్ట్ ఠాగూర్‌కు సతీవియోగం

నీలిమదేవి

ప్రజాశక్తి - బంటుమిల్లి : సీనియర్ జర్నలిస్ట్ కోసూరి ఠాగూర్ సతీమణి నీలిమదేవి (53) ఆకస్మికంగా మృతిచెందారు. గుండెపోటు కారణంగా ఆమె స్వగ్రామం కృష్ణాజిల్లా బంటుమిల్లిలో తుదిశ్వాస విడిచారు. స్వగృహంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో మరణించారు. డాక్టర్ తోట ప్రేమ్‌కుమార్ ఆమెను పరీక్షించి ధృవీకరించారు. ఠాగూర్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. నీలిమదేవి గత 20 ఏళ్లుగా ఇంటి వద్దే ట్యూషన్లు నిర్వహిస్తున్నారు. ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు ఆమె ట్యూషన్లు చెప్పేవారు. సుమారు 50-60 మంది విద్యార్థులు రోజూ ట్యూషన్‌కు వచ్చేవారు. 10వ తరగతి విద్యార్థులే 25 మంది వరకు ఉన్నారు. నీలిమదేవి అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి. మాజీ ఎంఎల్‌ఎ బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

ఎపిడబ్ల్యుజెఫ్ సంతాపం : సీనియర్ జర్నలిస్ట్ ఠాగూర్ సతీమణి నీలిమదేవి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాస్, కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ తదితరులు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటును నిలిపివేయండి

- ఎంఎల్‌ఎ యార్లగడ్డకు నున్న వాసుల వినతి

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో స్థానిక చెరువు సెంటర్ నుంచి లైబ్రరీ వరకు వెళ్లే ప్రధాన రహదారి (పటమట బజార్)లో డ్రైన్‌పై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే నిలుపుదల చేయాలని స్థానికులు ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు విన్నవించారు. లోఓల్టేజ్ సమస్య పేరుతో, ఇప్పటికే ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నప్పటికీ, మరో దానిని డ్రైన్‌పై ఏర్పాటు చేస్తున్నారని, అది స్థానికులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎనికేపాడులోని ఎస్ ఆర్ కే ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంక్రటావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శనివారం వినతిపత్రం అందజేశారు. సమస్యను విన్న వెంటనే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎలక్ట్రికల్ డీఈఈని పిలిచి వివరణ కోరగా, ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం వివాదస్పదంగా ఉందని చెప్పారు. ఏది ఏమైనా సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎంకె బేగ్ స్కూల్‌లో స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి - విజయవాడ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశంలో భాగంగా శనివారం సింగ్‌నగర్ లోని ఎంకే బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ పోటీల్లో పాల్గొని విజేతలకు నిలిచారు. విద్యార్థులు ప్లాస్టిక్ రహిత సమాజం ఏ విధంగా ఉండాలి అనే అంశాలతో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మైనం హుస్సేన్, సైన్స్ ఉపాధ్యాయులు సైదా సాహెబు, రవిబాబు, హుస్సేన్, కిషోర్ మరియు ఎన్సిసి ఆఫీసర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను తప్పుదారి పట్టించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా

24న ఎంబివికెలో సదస్సు

- హాజరుకానున్న దేవరాజ్ మహరాజ్

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కూల్ స్థాయిలో చరిత్ర, సైన్స్ పాఠ్య పుస్తకాలలో చేసిన మార్పులు అశాస్త్రీయతతో కూడుకొని ఉండడంతోపాటు పాలకులు చరిత్రను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఈనెల 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో సదస్సు నిర్వహించనున్నట్లు ఎంబివికె కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసదస్సుకు ప్రముఖ జీవ శాస్త్రవేత్త, ప్రొఫెసర్, కవి, విమర్శకులు, కవి రాజు త్రిపునేని రామస్వామి జాతీయ పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ దేవరాజ్ మహరాజ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈసదస్సు చరిత్ర అధ్యాపకులు, అభ్యుదయవాదులు, సైన్స్ ప్రేమికులు, విద్యార్థులు, ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల వారు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పిఎన్ఎం శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్ర ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా కమిటీ.శిక్షణ శిబిరం శనివారం ప్రారంభమైంది. ఈ శిబిరం ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతుంది. విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులోని శ్రామిక భవనంలో జరుగుతోంది. మొదటి రోజు శిక్షణలో మహిళా కళాకారులు పాల్గొన్నారు. లఘు నాటికకు పిఎన్ఎం కవి, పాటల శిక్షణకు పి.అప్పన్న శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపాల్‌గా ఆశ వ్యవహరించారు. పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు జివి.రంగారెడ్డి, దేవి కుమారి, తోట లక్ష్మీ దుర్గ, బాపట్ల లాస్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ కళకోసం కాదు కళ ప్రగతి కోసమని నినదిస్తూ ప్రజానాట్యమండలి ప్రజలతో మమేకమై ముందుకు సాగుతోందని పలువురు నేతలు అన్నారు.

రుద్రపాటిని సత్కరించిన మాజీ మంత్రి వెలంపల్లి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వైసిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా 54వ డివిజన్ చెందిన రుద్రపాటి తేజ్ కుమార్ ఇటీవల నియమితులైన సందర్భంగా శనివారం స్థానిక బ్రాహ్మణ వీధిలో గల వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయంలో ఆయనను వైసిపి నాయకులు, కార్యకర్తలు, క్రిస్టియన్ మైనార్టీ విభాగం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెల్లంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తేజ్ కుమార్ ని సన్మానించి అభినందనలు తెలిపారు.

సమ్మె ఉధృతం

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఏర్పడింది. గత 25 రోజుల నుండి మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుండంతో ఆయా విభాగాల్లో పనులు స్తంభించిపోయాయి. తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు మున్సిపల్ కార్మికులు సమ్మెను ఉధృతం చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు తోడు పారిశుధ్య కార్మికులు, మెకానిక్‌లు, పార్కు కార్మికులు, వాటర్, వీధిలైట్లు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, క్లాప్ ఆటో డ్రైవర్లు, ఇతర సెక్షన్లలోని వేలాది మంది కార్మికులు సమ్మెలో భాగస్వాములయ్యారు. జీఓ నెంబర్ 36 ప్రకారం రూ.21,500, అలాగే రూ.24,500 వేతనంతో పాటు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తోంది. దీంతో ఆయా విభాగాల్లోని కార్మికులు సమ్మెను ఉధృతంగా నిర్వహిస్తున్నారు. ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత నెల 25 నుంచి ప్రారంభమైన ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె శనివారానికి 25వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా కార్మికులు వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. వినూత్నరీతిలో ఆందోళనలు చేపడుతున్నారు. విధుల్లో తాము ఉపయోగించే పనిముట్లను ప్రదర్శిస్తూ, నిరసన, పొర్లు దండాలు, బైక్ ర్యాలీలు, అర్ధనగ్న ప్రదర్శనలు, వంటా వార్పు తదితర రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు వారికి మద్దతు తెలుపుతున్నారు. దీంతో కార్మికులు మొక్కవోని దీక్షతో ఎక్కడా వెనుకంజ వేయకుండా సమ్మెను కొనసాగిస్తున్నారు. వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించేంత వరకు తమ ఉద్యమాన్ని విరమించేది లేదని తేల్చిచెబుతున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని ముక్తంఠంతో చెబుతున్నారు. అయితే ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ మొండివైఖరిని ప్రదర్శిస్తోంది. దీంతో పట్టణాలు, నగరాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. పారిశుధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వర్షాలు కురిసినప్పుడు పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోంది. కార్మికుల సమ్మెతో ఆయా విభాగాల్లో ఎక్కడ పనులు అక్కడే స్తంభించిపోయాయి. చెత్త తరలించే వాహనాలు డిపోలకే పరిమితమయ్యాయి. అలాగే పార్కుల నిర్వహణ కూడా సరిగా సాగడంలేదు. పార్కులు కళావిహీనంగా తయారయ్యాయి. పలు ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. మరోవైపు ప్రభుత్వం జిఒ నెంబరు 279 విడుదల చేసి కార్మికుల ఉపాధిని దెబ్బతీసే చర్యలకు పూనుకుంటోంది. 'వర్క్ అవుట్ సోర్సింగ్' విధానంలో పారిశుధ్య నిర్వహణ బాధ్యతను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ

విధానం అమలైతే కార్మికుల వేతనాలు, సెలవులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలు మున్సిపాలిటీలకుగానీ, ప్రభుత్వానికిగానీ ఎటువంటి సంబంధం ఉండదు. అంతా కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లోకి వెళ్లిపోతుంది. కార్మికుల శ్రమను ప్రైవేటు కాంట్రాక్టర్లు దోచుకుంటారు. అలాగే కార్మికులను కుదిస్తారు. తద్వారా తక్కువ మంది కార్మికులతో ఎక్కువ పనిచేయిస్తారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వ వైఖరి కారణంగానే మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చింది. కార్మికులు సమ్మెలో భాగంగా నిర్వహించిన 'చలో డిఎంఎ' కార్యక్రమం ద్వారా సమ్మె ఉద్దేశ్యాన్ని సంబంధిత ఉన్నత స్థాయి అధికారులకు యూనియన్ నేతలు వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రి వర్గ ఉపసంఘంతో చర్చించి కార్మికుల వేతనాలు ఎంతో కొంత పెంచుతామని ఉన్నత స్థాయి అధికారులు చెబుతున్నా అది జిఓ రూపంలో రావాల్సి ఉంది. అయితే సమ్మెకాలపు ఒప్పందం అమలుపై మాత్రం నోరు మెదపడంలేదు. కార్మికులను పర్మినెంట్ చేసే అంశంపైనా మాట్లాడడంలేదు. అందువల్ల భవిష్యత్తులో పొంచి ఉన్న ప్రభుత్వ విధానాల ప్రమాదాలకు వ్యతిరేకంగా మున్సిపల్ కార్మికులు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. ఉండాలని ఆ దిశగా ఐక్యంగా ప్రభుత్వంపై వత్తిడి పెంచాల్సి ఉంది. ప్రభుత్వం కూడా కార్మికులతో చర్చలు జరిపి వారి వేతనాల పెంపుపై అధికారికంగా ప్రకటన చేయాల్సిన అవసరం ఉంది.

- డెస్క్

విపత్తుల వేళ ప్రాణాలు నిలిపే భీష్మ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విపత్తుల సమయంలో తక్షణం వైద్య సేవలు అందించి మనుషుల ప్రాణాలను కాపాడే విషయంలో భారత్ హెల్త్ ఇనీషియేటివ్ ఫర్ సహయోగ్, హిత అండ్ మైత్రి (భీష్మ్-) గేమ్ ఛేంజర్ అని, సంక్షోభ సమయంలో ఆపదలో ఉన్నవారికి ఈ పోర్టబుల్ హాస్పిటల్ ప్రాణాలు నిలపడంలో కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.భూకంపాలు, వరదలు, తుపాన్లు వంటి విపత్తుల సమయంలో యుద్ధప్రాతిపదికన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం భీష్మ్ ప్రాజెక్టును అభివద్ధి చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ్ క్యూబ్స్ రాగా.. వీటికి సంబంధించి శనివారం జరిగిన ప్రదర్శన, వర్క్‌షాప్‌నకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో ఉపయోగించు కునేందుకు వీలుగా దేశ వ్యాప్తంగా గుర్తించిన వైద్య సంస్థల్లోనూ, ఎయిమ్స్‌ల్లోనూ భీష్మ్ క్యూబ్‌లను అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు.

లేజర్ రన్ రాష్ట్ర పోటీల విజేత పావని

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : లేజర్ రన్ అనే ఆధునిక పెంటాథ్లాన్ క్రీడాంశంలో విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఎ తృతీయ సంవత్సరం విద్యార్థిని దేవరకొండ ఝాన్సీ పావని రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయ బహుమతి గెలుపొంది, జాతీయ పోటీలకు ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ టివి.బాలకృష్ణారెడ్డి, ఎన్సీసీ లెఫ్టినెంట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్.వి.రోహిణి కుసుమ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిని అభినందించారు. ఇది పిస్టల్ షూటింగ్, రన్నింగ్‌లతో కూడిన క్లిష్టమైన అంశమని, పరుగు, షూటింగ్ మధ్య ప్రత్యామ్నా యంగా అథ్లెట్లు పాల్గొనే ప్రత్యేక క్రీడాంశమని పి.డి. తెలిపారు.

మనోబంధు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మానసిక రుగ్మతతో ఎవరూ రహదారిపై బాధపడకూడదని డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికా రెడ్డి కోరారు. శనివారం ఉదయం విజయ వాడలోని సిద్ధార్థ అకాడమీ ఆడిటోరియంలో మనోబంధు సంస్థ మేనే జింగ్ ట్రస్టీ భూపతి రాజు రామకృష్ణ రాజు అధ్యక్షతన సంస్థ నాలుగో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడిచిన నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో సేవలందించిన వారి సేవలను అభినందిస్తూ రాధికా రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానసిక రుగ్మతతో బాధపడుతున్న వారిని వైద్యశాలలో చేర్పించి ఆరోగ్యం మెరుగుపరచాలని కోరారు. ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు పొట్లూరు భాస్కరరావు మాట్లాడుతూ ఇక బాధితులకు సేవలు అందిస్తున్న మనోబంధుకు చేయూత అందిస్తామని అన్నారు. జిఎస్ఎల్ విద్యాసంస్థల అధినేత గన్ని భాస్కరరావు, సంస్థ ట్రస్ట్ సభ్యులు విశ్రాంత ఐఎఎస్ అధికారి డి.చక్రపాణి, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ వైద్య సేవలు అందించాల్సిన అవసరం, ఆరోగ్యం కుదుటపడిన తర్వాత అందించవలసిన చేయూత గురించి వివరించారు. దళిత బహుజన ఫ్రంట్ ప్రతినిధి కె.వినయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.

నగరంలో టెక్నో స్పోర్ట్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాక్టివ్ వేర్ బ్రాండ్లను కస్టమర్లకు మరింత చేరువ చేసేందుకు టెక్నో స్పోర్ట్ ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ ఔట్ లెట్ విజయవాడలో ప్రారంభమైంది. విజయవాడ నగరంలోని మొగల్రాజపురంలో 1,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఔట్ లెట్‌ను శనివారం పలువురు ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నో స్పోర్ట్ సీనియర్ మేనేజర్ విఎం మెర్చంటేజర్ మోనిక, వీఎం మర్చంటేజర్ డేటా అనలిస్ట్ జ్యోతి మాట్లాడుతూ విజయవాడ క్రీడారంగ స్ఫూర్తికి గుండె వంటిదని, ఇటువంటి నగరంలో క్రీడాకారులు, ఫిట్‌నెస్ యాక్టివిటీస్ చేసే వారికి అవసరమైన బ్రాండెడ్ దుస్తులు, ఉపకరణాలు తమ ఔట్‌లెట్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అత్యుత్తమ ఇన్‌క్లాస్, మేడ్ ఇన్ ఇండియా దుస్తులు అందుబాటులోకి తెచ్చామని, విజయవాడ, పరిసరాల వారిని ఇవి ఎంతగానో ఆకర్షిస్తాయని, ఉపకరిస్తాయని తెలిపారు. టెక్ స్పోర్ట్ ప్రారంభం సందర్భంగా దాదాపు విజయవాడ రన్నర్స్ సొసైటీ, అమరావతి సైకిల్ క్లబ్, క్యాపిటల్ సైకిల్ క్లబ్ నిర్వహించిన 5కే రన్ మారథాన్, సైక్లింగ్

ఈవెంట్ ఉత్సాహభరితంగా సాగాయని వివరించారు. ఈ కార్యక్రమంలో 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక స్పోర్ట్స్ ఈవెంట్లకు నాణ్యమైన టీ షర్టులను లోగోలతో సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఇది దేశంలో 14వ ఔట్ లెట్ అని, ఈ ఏడాది చివరికి 50 ఔట్ లెట్లు ప్రారంభించాలని టెక్ స్పోర్ట్ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు.

అమ్రిత సాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శనివారం హాండ్స్ ఆన్ వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కె రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన హైదరాబాద్‌కు చెందిన సీ డాక్ సైంటిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న సాధు శ్రీనివాస్ మాట్లాడారు. కృత్రిమ మేధస్సు ద్వారా టెక్స్ట్ టు ఇమేజ్, ఇమేజ్ టు టెక్స్ట్, టెక్స్ట్ టు స్పీచ్ సులువుగా చేసుకోవచ్చని తెలిపారు. కంప్యూటర్ శక్తి, పెద్ద మొత్తంలో డేటా లభ్యం కావడం, సైద్ధాంతిక అవగాహనలో పురోగతి తరువాత కృత్రిమ మేధ పరిశోధనలు తిరిగి పుంజుకున్నాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యం.శశిధర్ మాట్లాడారు.

డయాబెటిక్ రెటినోపతిపై పరిశోధనకు డాక్టర్ శ్రీకాంత్‌కు డాక్టరేట్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగం నుండి గౌరవప్రదమైన గుర్తింపు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడకు చెందిన ప్రముఖ మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ మెడింపూడి శ్రీకాంత్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగం నుండి పిహెచ్.డి డాక్టరేట్ పొందారు. "దీర్ఘకాలిక టైపు 2 మధుమేహ రోగులలో డయాబెటిక్ రెటినోపతికి సంబంధించిన బాహ్య, అంతర్గత ప్రమాద కారకాలు, జన్యు వ్యత్యాసాల మూల్యాంకనం' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధనను విశ్వవిద్యాలయ రసాయనశాస్త్ర విభాగ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సుబ్బారావు పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తిచేశారు. అధ్యయనంలో బయోకెమికల్, మాలిక్యులర్, జన్యు సంబంధిత, వైద్య , జీవనశైలి అంశాలు సమగ్రంగా విశ్లేషించారు. టైపు 2 మధుమేహం ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి డయాబెటిక్ రెటినోపతి ఉన్నట్లు గుర్తించబడిందన్నారు. మధుమేహం 10 ఏళ్ల కంటే ఎక్కువ ఉన్నవారిలో ఈ ప్రమాదం 40 రెట్లు అధికంగా ఉంటుందన్నారు. అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, మద్యం సేవ, వ్యాయామం లోపం ఉన్న వారిలో వచ్చే అవకాశం ఉందన్నారు.

పిహెచ్‌డి ఒక మైలురాయి : డాక్టర్ మెడింపూడి శ్రీకాంత్

'ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి పీహెచ్.డి డాక్టరేట్ పొందడం నా జీవితంలో ఒక మైలురాయి. ఇది నాకొక గౌరవమే కాక, మరింత బాధ్యతను కూడా కలిగించింది. మధుమేహంతో బాధపడే రోగుల్లో చూపు కోల్పోయే పరిస్థితి ం డయాబెటిక్ రెటినోపతి ం చాలా మందికి మౌనంగా మిగిలే సమస్య. ఈ అంశంపై శాస్త్రీయంగా లోతుగా అధ్యయనం చేయాలన్న అభిలాషతోనే ఈ పరిశోధన ప్రారంభమైంది.'

బంగారు కంఠాభరణం సమర్పణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మకు హైదరాబాదు వాస్తవ్యులు బంగారు కంఠాభరణం సమర్పించారు. శనివారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన అడ్డగట్ల ప్రశాంత్, సంతోషిణి దంపతులు కుటుంబంతో విచ్చేసి 114 గ్రాముల బరువు గల బంగారు ఆభరణం సమర్పించారు.

ఎసిఎంఇ సోలార్‌తో ఎనర్జీ స్టోరేజ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎసిఎంఇ సోలార్ హోల్డింగ్స్ అనుబంధ సంస్థ బ్యాటరీ ప్రాజెక్ట్ కోసం స్వతంత్ర బ్యాటరీ. ఎనర్జీ స్టోరేజ్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు సంస్థ ప్రతినిధి కె.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ డిమాండ్ ఉన్న సమయంలో విద్యుత్‌ను నిల్వ చేసేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగప డుతుందన్నారు. రెండేళ్లలో ప్రాజెక్ట్ పూర్తవుతుందని అన్నారు.

ప్రజారోగ్యం విభాగం సిబ్బందికి సిఎం అభినందన

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ ప్రజారోగ్య విభాగం సిబ్బందిని రాష్ట్ర సిఎం చంద్రబాబు అభినందించారు. ప్రతి 3వ, శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు ఆంధ్ర ప్రదేశ్ లో 2024 స్వచ్ సర్వేక్షన్‌లో అవార్డులు గెలుపొందిన నగరాలకు అందజేశారు. అందులో విజయవాడ ప్రజారోగ్యం సిబ్బందికి అవార్డు ఇచ్చి సన్మానించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.